ప్రజాశక్తి

గురువారం 14 ఆగస్టు 2025 8 పేజీలు



గుంటూరు




పల్నాడు



పెదకాకాని, చేబ్రోలు మండలాల్లో నీట మునిగిన పొలాలు



క్రోసూరు-ఊటుకూరు రహదారిపై నీరు



దుగ్గిరాల మంలంలో



పిడుగురాళ్ల మండల జూలకల్లు వద్ద..



మేడికొండూరు వద్ద



పెదకూరపాడు వద్ద



తాడికొండ వద్ద



తెనాలి మండలంలో పొలాలు

ముంచెత్తిన వాన

- గుంటూరు ఛానల్‌లో పడి విద్యార్థి మృతి
- కృష్ణానదిలో ఇద్దరు యువకులు గల్లంతు
- రాజధానికి స్తంభించిన రాకపోకలు
- పొంగుతున్న వాగులు, మునిగిన పొలాలు దెబ్బతిన్న రోడ్లు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు జనజీవనానికి అంతరాయం కలిగించాయి. కాల్వలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. రెండు జిల్లాల పరిధిలో అనేక మార్గాల్లో కాజ్ వేలపై వర్షపు నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వానలు మరో మూడు రోజుల కొనసాగుతాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో గురువారం పాఠశాలలకు సెలవు ప్రకటించారు. బుధవారం కాల్వలో పడి నంబూరు వద్ద 8వ తరగతి విద్యార్థి నెలపాటి భరత్ (12)దుర్మరణం పాలయ్యాడు. తుళ్లూరు మండలం రాజధాని ప్రాంతంలోని ఉద్దండరాయుని పాలెం వద్ద కృష్ణానదిలో పడి ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. పెదకూరపాడు శివారులో లోలెవల్ చప్టాపై నీటి ప్రవాహంలో సత్తెనపల్లి మండలం నందిగామకు చెందిన రాజశేఖర్, సన్నీ కొట్టుకొని పోగా పోలీసులు కాపాడారు. రాజధాని అమరావతి కి వెళ్లేందుకు గుంటూరు నుంచి తుళ్లూరు, అమరావతి నుంచి తుళ్లూరు మార్గంలో వరద నీరు రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తాడికొండ మండలం లామ్ వద్ద కొండవీటి వాగు ఉధతి తో

▶ 2లో

కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశానికి చేటు

గుంటూరు, నరసరావుపేటలో వర్షంలోనూ క్విట్ కార్పొరేట్ ర్యాలీ



గుంటూరు



నరసరావుపేట

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

స్వేచ్ఛ వాణిజ్యం ఒప్పందం పేరుతో విదేశీ కార్పొరేట్ సంస్థలను మనదేశ వ్యవసాయం రంగంలోకి అనుమతించే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బుధవారం జాతీయ రైతు, కార్మిక సంఘాల పిలుపులో భాగంగా గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని గాంధీ పార్కు వద్ద నిరసన చేపట్టారు. గుంటూరులో శంకర్ విలాస్ సెంటర్‌నుండి లాడ్జి సెంటర్ వరకూ నిరసన ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. గుంటూరులో నిరసనకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ అధ్యక్షత వమించగా నరసరావుపేటలో రైతుసంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు అధ్యక్షత వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఏపీ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, ఆల్ ఇండియా కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు, సిఐటియు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శులు ఎస్.ఆంజనేయులు నాయక్, కాసా రాంబాబు మాట్లాడారు. కేంద్రప్రభుత్వం అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్యం కోసం చర్చలు కొనసాగిస్తోందన్నారు. అగ్రిమెంట్లో వ్యవసాయ రంగాన్ని, పాడి రంగాన్ని, పౌల్ట్రీ రంగాన్ని చేర్చాలని అమెరికా పట్టు పడుతుందన్నారు. ఇప్పటికే నాలుగు సార్లు చర్చలు జరిగాయన్నారు. ఐదోసారి చర్చల కోసం అమెరికా అధికారులు మనదేశం వస్తున్నారని మన ఎగుమతులపై అదనంగా 25శాతం సుంకాలు విధిస్తూ

▶ 2లో

ముంపు ప్రాంతాల్లో సిపిఎం పరిశీలన



ప్రజాశక్తి - పెదకాకాని

భారీ వర్షాలకు మండల కేంద్రమైన పెదకాకాని, నంబూరు, గొల్లమూడి ఉప్పలపాడు గ్రామాల్లోని పొలాలు నీట మునిగాయి. పొలాలు చెరువుల్లా మారాయి. నంబూరు, గోళ్లమూడి గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకొని రవాణా సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముంపు ప్రాంతాల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ పర్యటించి స్థానికుల ఇబ్బందులును తెలుసుకున్నారు. వెదపద్ధతిలో వేసిన వరి దెబ్బతిని ఎకరాకు రూ.18 వేలు నష్టపోయామని రైతులు వాపోయారు. నేతాజి మాట్లాడుతూ కాల్వకట్టలు మరమ్మతులు, కాల్వల పూడికతీత పనులు చేయాలని సిపిఎం గతంలో పలుమార్లు విన్నవించినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోని ఫలితమే ఈ సమస్యన్నారు. మండలంలో సుమారు 15 వేల ఎకరాలు పూర్తిగా మునిగిందన్నారు. వీరికి నష్టపరిహారంతోపాటు నీరు ఇళ్లల్లో చేరి ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం సత్వరం సహాయం అందించాలని

▶ 2లో

నేడు పాఠశాలలకు సెలవు

ప్రజాశక్తి -గుంటూరు జిల్లా ప్రతినిధి

భారీ వర్షాల కారణంగా గుంటూరు, పల్నాడు జిల్లాలో గురువారం పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్టు జిల్లాల కలెక్టర్లు ఎస్.నాగలక్ష్మి, పి.అరుణ్‌బాబు తెలిపారు.

కాల్వలో పడి విద్యార్థి దుర్మరణం

ప్రజాశక్తి - పెదకాకాని : వర్షపు నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్న మండల పరిధిలోని నంబూరు గ్రామంలోని గుంటూరు ఛానల్‌ను దాటుతూ నేలపాటి భరత్ (12) అనే విద్యార్థి మృతి చెందాడు. స్థానిక జెడ్‌పి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న భరత్ కాజ వైపు నుంచి నంబూరు కాల్వ దాటుతుండగా వరద ఉధృతి కారణంగా కాలుజారి కాల్వలో పడి కొట్టుకుపోయాడు. గమనించిన స్థానికులు గాలించి బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని టిడిపి గ్రామ అధ్యక్షులు మాకిరెడ్డి జయరామిరెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.

కృష్ణానదిలో అన్నదమ్ములు గల్లంతు

ప్రజాశక్తి - తుళ్లూరు : మండలంలోని ఉద్దండ రాయునిపాలెం వద్ద కృష్ణానదిలో తెనాలి వద్ద పెదపాలేనికి చెందిన పసంగి వీర ఉపేంద్ర (22), పసంగి కామేశ్వరరావు (19) గల్లంతయ్యారు. అన్నదమ్ములైన వీరు తాడేపల్లిలోని సీతానగరం వద్ద నివాసం ఉంటున్నారు. ఉద్దండ రాయునిపాలెం ఇసుక రేవు వద్ద పనిచేస్తుంటారు. బుధవారం కృష్ణానదిలో ఇసుక తోడే డ్రెజ్జర్ స్థానం మార్చేందుకు కామేశ్వరరావు, వీరఉపేంద్రతో పాటు మరో యువకుడు నదిలోకి దిగారు. నీటి ఉధృతికి కామేశ్వరరావు, వీరఉపేంద్ర కొట్టుకుపోగా మరో యువకుడు సురక్షితంగా బయటపడ్డాడు. గల్లంతైన వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో గాలింపునకు ఆటంకం ఏర్పడుతోంది. కాగా కృష్ణానదికి వరద ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సమీప ప్రాంత ప్రజలు, చేపలు పట్టే వారు జాగ్రత్తగా ఉండాలని, నదిలోకి దిగొద్దని పోలీసులు హెచ్చరించారు.



లక్ష్మీశారీస్ అండ్ డ్రెస్ మెటీరియల్స్ షోరూమ్‌ను ప్రారంభించిన నారా బ్రాహ్మణి

ప్రజాశక్తి మంగళగిరి : మంగళగిరి పట్టణంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. మంగళగిరి పట్టణం గోలివారివీధిలో దామర్ల వేణు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీశారీస్ అండ్ డ్రెస్ మెటీరియల్స్ షోరూమ్‌ను దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ గొట్టిపాటి లక్ష్మితో కలిసి నారా బ్రాహ్మణి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గోలివారివీధికి చేరుకున్న నారా బ్రాహ్మణికి పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యాల మధ్య లక్ష్మీ శారీస్ వారి చేనేత వస్త్ర దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి చేనేత వస్త్రాలను పరిశీలించారు. డిజైన్ లకు సంబంధించిన వివరాలను, చేనేతలకు అందుతున్న మద్దతు గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. చేనేతకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు నారా లోకేష్ గట్టి పట్టుదలతో ఉన్నారన్నారు. అనంతరం చేనేత చీరను కొనుగోలు చేశారు.

నిత్యావసరాలు సిద్ధంగా ఉంచండి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఎడతెరిపి లేని వానలతోపాటు ఇంకా భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య, ఆరోగ్య ఇతర శాఖల అధికార యంత్రాంగం అప్రమత్తం ఉండాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. వారితో బుధవారం టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, ఇళ్లను మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు పరిశీలించి వాటిల్లోని వారిని ఖాళీ చేయించాలన్నారు. సరిపడా నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

అత్యధిక వర్షపాతం

పల్నాడు జిల్లాలో బుధవారం నాటికి అత్యధిక వర్షపాతం నమోదైంది. జూన్‌లో కురిసిన తొలకరి వర్షాల నుండి నేటి వరకు జిల్లా వ్యాప్తంగా 3557.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఒక్కరోజు 60.4 మిల్లీమీటర్ల పడినట్లు చెప్పారు.

ముంచెత్తిన వాన

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గుంటూరు జిల్లాలో రికార్డు స్థాయిలో చేబ్రోలు మండలంలో 272.4 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పల్నాడు జిల్లా పెదకూరపాడు లో అత్యధికంగా 165 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ప్రకాశం బ్యారేజీకి బుధవారం సాయంత్రం 3.65 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. బ్యారేజీకి గురువారం ఉదయానికి ఐదు లక్షల క్యూసెక్కుల వరకు వరద ప్రవాహం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

అధిక వర్షాల వల్ల గుంటూరు పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో రహదారులు నీటమునిగాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక రహదారులపై వర్షపునీరు జోరుగా ప్రవహించింది. వేలాది ఎకరాల లో పైర్లు నీట మునిగాయి. గుంటూరు నగరంలోని వివిధ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డొంక రోడ్డు కంకరగుంట ఆర్వోబీల వద్ద వర్షపు నీరు నిలిచి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. తాడికొండ మండలం పొన్నెకల్లులో చెరువుకు గండి పడి ఇళ్లలోకి నీరు చేరింది. రాజుపాలెం మండలంలో అనుపాలెం వాగు ఉధృతితో సత్తెనపల్లి-హైదరాబాద్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. గుంటూరు కాజా టోల్‌గేట్ దగ్గర భారీగా వరదగంటల తరబడి నిలిచిపోయిన వాహనాలు నిలిచిపోయాయి. అచ్చంపేట మాదిపాడు మధ్య వరద నీరు పోటెత్తింది. అచ్చంపేట సబ్‌స్టేషన్‌లోకి నీరు చేరింది. బెల్లంకొండ మండలానికి మాచవరం మండలానికి మధ్య రాకపోకలు ఆగిపోయాయి.

గుంటూరు జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు (మిల్లీమీటర్లలో)

చేబ్రోలు 234.6, దుగ్గిరాల 225.8, తాడికొండ 225, మంగళగిరి 194.8, పెదకాకాని 186.8, తుళ్ళూరు 180.2, తెనాలి 178.4, పొన్నూరు 144.2, గుంటూరు ఈస్ట్ 140.2, మేడికొండూరు 140.2, కొల్లిపర 138.2, గుంటూరు వెస్ట్ 132.2, ఫిరంగిపురం 111.2, తాడేపల్లి 106.4, వట్టి చెరుకూరు 89.6, పత్తిపాడు 65.4, పెదనందిపాడు 62.4, కాకుమాను 60.4.

సాగర్ 26 గేట్ల నుండి నీరు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 2,28,141 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరుతుండటంతో బుధవారం 26 క్రస్టు గేట్లను తెరచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,745 క్యూసెక్కులు, కుడి కాల్వకు 4050 క్యూసెక్కులు, ఎస్‌ఎల్బీసీకి 1800 క్యూసెక్కులు, మొత్తం అవుట్ ఫ్లోగా 2,69,445 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 589.50 అడుగుల వద్ద ఉంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా 308.7614 టీఎంసీల వద్ద నిల్వ ఉంది. ఇదిలా ఉండగా పర్యాటక శాఖ అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలని అధికారులను మాచర్ల తహశీల్దార్ కిరణ్‌కుమార్ సూచించారు. జలశయాన్ని పరిశీలించారు. నాగార్జున కొండకు వెళ్లే లాంచీలలో లైఫ్ జాకెట్‌లు తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో లాంచీ యూనిట్ మేనేజర్ వినయతుల్లా, నాగార్జున కొండ మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్, ఎఎస్ఐ సోమలా నాయక్, పులుసు వీరారెడ్డి పాల్గొన్నారు.











తాడేపల్లి రూరల్ మండలం





ఎత్తిపోతలకు జలకళ.. జన సందడి..

ఎత్తిపోతలకు వరద ప్రవాహం బుధవారం భారీగా పెరిగింది. ఎగువన వర్షాలు పడుతుండటంతో వాగులు, అటవీ మార్గాల ద్వారా వరద నీరు ఎత్తిపోతలకు భారీగా చేరుకుంటోంది. ఎత్తిపోతలలో 70 అడుగుల ఎత్తు నుంచి నీరు కిందకు ప్రవహిస్తూ పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఈ దృశ్యాలను తిలకించేందుకు పర్యాటకులు తరలివచ్చారు.





పెదకాకాని మండలం నంబూరు వద్ద వాగులోపడి మృతి చెందిన విద్యార్థి నేలపాటి భరత్



ప్రజాశక్తి-ముప్పాళ్ల : మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గ్రామాల్లో డ్రెయినేజీలు పొంగి పారిశుధ్యం అధ్వానంగా మారింది. వరినారు పోసిన రైతులు వరి విత్తనాలు తిరగబడి మొలవకుండా పోతాయోననీ ఆందోళన చెందుతున్నారు. పశువుల పాకలు బురదమయంగా మారి పాడిరైతులు అవస్థ పడుతున్నారు. జీవాలకు వ్యాధులు సోకుతాయేమోనని కంగారు పడుతున్నారు.

ప్రజాశక్తి-రొంపిచర్ల: లోతట్టు ప్రాంతాలకు జలమయం కాగా పొలాలన్నీ చదునయ్యాయి. అన్ని గ్రామాల్లో వాగులు, చెరువులు, కాల్వల్లో నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మాచవరం, అన్నవరం, విప్పర్లపల్లి గ్రామాల్లోని ఓగేరు వాగు తీవ్రరూపం దాల్చింది. బెహరావారిపాలెం (దాసరి పాలెం) నుండి మాచవరం వెళ్లే రోడ్డు మీద గల ఓగేరు వాగు ప్రవహిస్తుండడంతో రాకపోకలు స్తంభించాయి. ఓగేరు వాగుపై మాచవరం గ్రామ సమీపంలో నిర్మించిన బ్రిడ్జి మీదుగా వర్షపు నీరు ఉధతంగా ప్రవహిస్తూ వాహనదారులు అవస్థ పడ్డారు. ఇక్కడ బ్రిడ్జి నిర్మించి ఏళ్లు గడిచి శిథిలావస్థకు చేరినా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

ముంపు ప్రాంతాల్లో సిపిఎం పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. గుంటూరు ఛానల్ ఇరిగేషన్ జేఈ అక్కడికి రాగా ఆయనతో మాట్లాడి కోతకు గురైన కాల్వకట్లను సత్వరం పూడ్చాలని కోరారు. నంబూరు నుండి గుంటూరు వెళ్ళేటప్పుడు ఊరు చివర మురుగునీరు వాగుకు, నంబూరు నుండి కాజా వెళ్లే మార్గంలో ఊరు చివర మురుగునీరు పోయే వాగులకు వంతెనలు నిర్మించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. పరిశీలనలో సిపిఎం మండల కార్యదర్శి ఎన్.శివాజీ, నంబూరు గ్రామ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు ఉన్నారు.

3 లక్షల క్యూసెక్కులు విడుదల



ప్రజాశక్తి-తాడేపల్లి : ఎగువ ప్రాంతాల నుంచి ప్రకాశం బ్యారేజ్‌కి భారీ వరద నీరు చేరుతోంది. మ్యారేజి గేట్లు ఎత్తి మూడు లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తెనాలి సబ్ కలెక్టర్ అంజనా సిన్హా, తహశీల్దార్ సీతారామయ్య సీతానగరం వైపు కృష్ణా నది వరద ఉధృతిని పరిశీలించారు. మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. వరదనీరు పోటేత్తే అవకాశం వున్నందున పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు.

కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశానికి చేటు

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ జారీ చేసిన హుకుంపై సంతకం చేశారన్నారు. అమెరికా అధ్యక్షుడు సుంకాల విధిస్తూ రంకెలు వేస్తుంటే మన ప్రధాని మౌనం పాటిస్తున్నారని అన్నారు. ఒప్పందానికి అంగీకరిస్తే మనం సమృద్ధిగా పండించుకునే గోధుమ, వరి, మొక్కజొన్న వంటి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవాల్సి వస్తుందన్నారు. పాలు, పాలు ఉత్పత్తులు, పౌల్ట్రీ, పౌల్ట్రీ ఉత్పత్తులు దిగుమతి చేసుకోవలసి వస్తుందన్నారు. సుంకాలు లేకుండా దిగుమతులు వచ్చి పడితే మన రైతాంగం పంటలను అమ్ముకున్న అవకాశం లేక దివాలా తీయడం తప్ప మరో మార్గం ఉండని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇంగ్లాండుతో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం పాల ఉత్పత్తులు, ఆహార పదార్థాలు దిగుమతి అవుతున్నాయన్నారు. ఈ అగ్రిమెంట్లు సుంకాలపై జరుగుతున్న చర్చల ప్రభావం వలన మనం ఎగుమతి చేస్తున్న మిర్చి, పొగాకు, మామిడి, శనగల ధరలు పడిపోయి రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. రొయ్యలపై ఉన్న ఐదు శాతం పన్నును 50 శాతం పెంచడంతో రొయ్యల ధర పడిపోయిందన్నారు. గతంలో తీసుకొచ్చిన మూడు వ్యవసాయాలను చట్టాలను ఉద్యమంతో వెనక్కి తీసుకొని, దొడ్డిదారిలో తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వ్యవసాయ వ్యతిరేక విధానాలు విడనాడాలని, స్మార్ట్ మీటర్లు ఉపసహరించుకోవాలని, రైతుల నుండి సారవంతమైన భూముల సేకరణ ఆపాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విడనాడాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గుంటూరులో రైతు, కార్మిక సంఘాల నాయకులు వి.రాధాకష్ణమూర్తి, పచ్చల శివాజీ, కొల్లి రంగారెడ్డి, ఈమని అప్పారావు, ఎ.అరుణ్‌కుమార్, దండా లక్ష్మీనారాయణ, బి. లక్ష్మణరావు, కె.ముత్యాలరావు, మహమ్మద్ చిష్టీ, కె..శ్రీనివాసు, నరరావుపేటలో సిఐటియు నాయకులు సిలార్ మసూద్, డి.శివకుమారి, పిడిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, జి.రామకృష్ణ, నల్లపాటి రామారావు, కెఎన్‌పిఎస్ నాయకులు కృష్ణ, అశ్లీల ప్రతిఘటన వేదిక నాయకులు ఈదర గోపీచంద్, ఎఐటియుసి నాయకులు రంగయ్య, ఫిరోజ్, రైతు సంఘం నాయకులు ఆర్.మునివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గౌరవ కోర్టువారి వేలం ప్రకటన
గౌరవ 2వ అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
E.P. No. 124/2024 in O.S. No.549/2022

బిట్వీన్ :
మొవ్వా వాసు .... డిహెచ్‌ఆర్.
మరియు
వాడపల్లి నాగలక్ష్మి .... జెడిఆర్

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి గౌరవ కోర్టువారు ది. 30-8-2025న బహిరంగ వేలం జరిపెదరు. కావున ఆసక్తి గలవారు ది. 30-8-2025 న ఉదయం 10-30 గం.లకు పైన పేర్కొన్న న్యాయస్థానంలో హాజరు కాబడి ఈ దిగువ షెడ్యూల్ స్థిరాస్తి బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా తెలియ జేయటమైనది.

షెడ్యూల్ : గుంటూరు జిల్లా, తెనాలి టౌన్, ఐతానగర్, కన్నెగంటి వెంకయ్య వీధి, 4-22-16/బిలో గల స్థలం హద్దులు :
తూర్పు : గుగ్గిలం భాగ్యమ్మ గారి హద్దు
దక్షిణం : మున్నంగి పోతురాజుగారి హద్దు
పడమర : పూసపాటి కొండంరాజు గారి హద్దు
ఉత్తరం : వాడపల్లి బాలకృష్ణ గారి హద్దు.

ఈ నాలుగు హద్దుల మధ్య గల చ.గ. 97లు లేక చ.మీ. 81-13లు నివేశన స్థలంలో గల గ్రౌండ్‌ఫ్లోర్, ఫస్ట్‌ఫ్లోర్ ఆర్‌సిసి డాబా గల ఇల్లు కలదు. 6 అడుగుల రాకపోకలకు దారి కలదు.

డిహెచ్‌ఆర్ విలువ : రూ.11,00,000/-
అమీనా విలువ : రూ.35,00,000/-
మార్కెట్ విలువ : రూ. 32,89,640/-
ఇ.సి.దాఖలా: కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంకు తెనాలి లో ది.5-3-2019 తేదీన అసలు రూ. 6,00,000/- లు కు తాకట్టు కలదు.
వేలం తేది : 30-8-2025
తదుపరి విచారణ : 6-9-2025

కె.శ్రీనివాస్,
పి.వి.శ్రీమన్నారాయణ,
డిహెచ్‌ఆర్ తరపు న్యాయవాదులు,
తెనాలి, గుంటూరుజిల్లా.
సెల్ : 8919744219.

SALE NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL CIVIL JUDGE (JUNIOR DIVISION) : TENALI
E.P.No.217 OF 2023 in O.S.No. 424 OF 2023

BETWEEN:
Karnata Venkatrao ....DHR
AND
Nerella Prameela Rani .... JDR

SCHEDULE

Item No.1. Guntur District, Duggirala Sub District, Duggirala Panchayat, 9th Block, bounded by:East Circar Road f 25'-0", South: Kanayaka Parameswari Vysyula Sathram f 51'-3", West: 4th Item joint site f 27'-3", North: 2nd item some extent, 3rd item joint vacant site some extent f 52'-3", within the above boundaries an extent of Sq 150 yards or sq 125.42 mts, old Door No. 9-9, new no.9-8, 105 years back old tiled house therein constructed (sq 787 ft) within the doors, windows, all total wooden items.

Item No.2. East: Circar Road f 6'-9", South: 1st item house f 38'-3", West: 3rd Item joint well site haddu f 6'-3", North: Khambampati Nageswara Rao's & Shaik Husain site f 38'-3" within the above boundaries an extent of Sq 28 yards or sq 23-41 mts vacant house site.

Item No.3. East: 2nd item vacant site some extent, Khambampati Nageswara Rao's vacant site some extent f 15'-6", South: 1st item house some extent, 4th item joint site some extent f 19'-6", West: Jampala Seshagiriramma's site f 14'-6", North: Khambampati Nageswara Rao's site f 20'-6", within the above boundaries an extent of Sq 33 yards sq 27-59 mts vacant house site only 1/5th joint sq 6'. 3/5" yards, or sq 5.53 mts, vacant site in drinking water well 1/5 joint share rights only.

Item No.4. East: 1st item site f 27-3, South: kanyakaparameswari Vysyula Sathram haddu f 4'-3", West: Jampala Sesha giri-ramma's site f 27'-3", North: 3rd item haddu f 4-6, within the above boundaries an extent of Sq 13 yards or sq 10.87 mts vacant site in 1/5th share joint rights sq 2.3/5 yards, or sq 2.18 mts, site only. All items within the old Door No. 9-9, new no.9-8.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
అమీనా విలువ : 14,46,400/-
మార్కెట్ విలువ : 14,46,850/-
డిహెచ్‌ఆర్ విలువ : 9,00,000/-
సేల్ డేట్ : 01-09-2025
ఫరదర్ హియరింగ్ : 08-09-2025

K.VENKATESWARA RAO
ADVOCATE, TENALI.

ప్రకటన
ఖమ్మంజిల్లా, సత్తుపల్లి VI ADJ గారి కోర్టు నందు
దావా M.V.O.P. 4/2025

బిట్వీన్ :
గోగినేని చంద్రశేఖర్ ... Claim Petitioner
వర్సెస్
టు:
2) పోలూరి వాణి, W/o వీరారెడ్డి, Age : 53 yrs Occ. Owner, R/o Second Lane, Second Cross Roads, మనీషా నిలయం, వెంకటరమణ కాలనీ, పట్టాభి కాలనీ, గుంటూరు, ఎ.పి.

ఇందుమూలంగా పైన తెలిపిన 2వ వారు పోలూరి వాణి W/o వీరారెడ్డి R/o సెకండ్ లైన్, సెకండ్ క్రాస్‌రోడ్స్, మనీషా నిలయం, వెంకటరామ కాలనీ, పట్టాభి కాలనీ, గుంటూరు జిల్లా, ఎ.పి. వారికి తెలియజేయునది ఏమనగా,

మీ మీద వేసిన Claim Petitioner వేసిన యాక్సిడెంట్ వేసిన యాక్సిడెంట్ దావా నెం. M.V..O.P. 4/25 లో మీకు నోటీసు పంపిన మీకు అందలేదు. కావున కోర్టువారి ఉత్తర్వులతో ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 04-09-2025న పై నెంబరు గల దావా, పైన తెలిపిన కోర్టులో మీ హాజరు నిమిత్తం కలదు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టునందు మీరు తప్పక హాజరు కాగలరు. లేనియెడల మీ పరోక్షములో పిలువబడును.

కోర్టువారి ఉత్తర్వులతో
వాయిదా : 04-09-2025

ఇట్లు
జూపూడి కిరణ్ రంజని, M.A., LL.B.,
డి.శాంతి,
సత్తుపల్లి.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఉద్దండ్రాయునిపాలెం గ్రామ సర్వే నెం:95,1ర్లులో ప్లాట్ గుర్తింపు నెం: 7-83 -393 -2069 -2-B1 రుకు సరియగు చ.గ.250లు గల ఖాళీ నివాస స్థలం ప్లాట్ ఎ.పి.సి.ఆర్.డి.ఎ వారివలన నా పేరున శ్రీ మందడం సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో 1 వ పుస్తకం ద.నెం: 3720/2024 రుగా రిజిష్టరు జరిగిన ఒరిజినల్ దస్తావేజున్నూ, వెలగపూడి గ్రామ సర్వే నెం:14,13ర్లులో ప్లాటు గుర్తింపు నెం: 7 -83 -394 -2073 -17 -B1 రుకు సరియగు చ. గ.250లు గల ఖాళీనివాస స్థలం ప్లాట్ ఎ.పి.సి.ఆర్.డి.ఎ వారి వలన నాపేరున శ్రీ మందడం సబ్‌రిజిస్ట్రారు వారి కార్యాలయములో 1 వ పుస్తకం ద.నెం: 3721/2024 రుగా రిజిష్టరు జరిగిన ఒరిజినల్ దస్తావేజున్నూ మరియు మందడం గ్రామ సర్వే నెం: 363రులో ప్లాటు గుర్తింపు నెం: 17 -142 -616 -2092 -23-I1రుకు సరియగు చ. గ 210లు గల ఖాళీ వాణిజ్య స్థలం ప్లాటును ఎ.పి.సి.ఆర్.డి.ఎ వారి వలన నా పేరున శ్రీ మందడం సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో 1 వ పుస్తకం ద.నెం: 3722/ 2024 రుగా రిజిష్టరు జరిగిన ఒరిజినల్ దస్తావేజులు మూడున్నూ మరియు చ.గ 15లు టి.డి.ఆర్(వాణిజ్య) బాండును తీసుకొని ది. 02-08-2025వ తేదీన ఉద్దండ్రాయునిపాలెం గ్రామం మాఇంటి వద్ద నుండి మందడం సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంనకు ఆటోలోవెళ్ళుచుండగా మార్గ మధ్యములో సదరు దస్తావేజులు వున్న కవర్ ఎక్కడో జారిపడిపోయినది. కనుక సదరు ద.నెం: 3720/ 2024 రు, ద.నెం: 3721/2024 రు ద.నెం: 3722/ 2024 ర్లు గల మూడు ఒరిజినల్ దస్తావేజులు న్నూ, చ.గ15లు టి.డి.ఆర్ (వాణిజ్య) బాండు ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపరచ గలరు. **ఫోన్ నెం: 72860 67644**

ఇట్లు
పాలేపు రోజారాణి
W/o పాలేపు నాగమల్లేశ్వర రావు(లేటు)
ఉద్దండ్రాయునిపాలెంగ్రామం,
తుళ్ళూరు మండలం, గుంటూరుజిల్లా.

IN THE COURT OF THE III ADDL. JUDGE (JUNIOR DIVISION) , GUNTUR
I.A. No. 153/2025 O.S. No. 876/2024

Between :
Byrapaneni Sambasiva Rao ..... Petitioner
And
Pamulapati Aruna & others.... Respondents
R3 : Pamulapati Sudheep, S/o late P. Bhavani Prasad, R/o D.No. 135-5-200, 5th Lane, Vijayapuri, JKC College Road, Guntur.

పై నెంబరు దావాలో వాది తనకు రావలసిన ప్రోనోటు బాకీని రాబట్టుకొనుటకు గాను పాములపాటి భవానీ ప్రసాద్ చనిపోగా 1 టు 3 రెస్పాండెంట్స్ పైన దావా దాఖలు చేయుచూ ఐ.ఎ. నెం. 153/2025 గా Attachment Before Judgement Petition దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో 3వ రెస్పాండెంటుకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పేపరు పబ్లికేషన్ నిమిత్తం ది. 28-8-2025కి వాయిదా అయివున్నది. కావున 3వ రెస్పాండెంట్ వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై తనకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనియెడల పరోక్షమందు తీర్మానింతురు.

ఇట్లు
బి.విజయకృష్ణ,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
గుంటూరు.

IN THE COURT OF THE III ADDL. JUDGE (JUNIOR DIVISION) , GUNTUR
O.S. No. 876/2024

Between :
Byrapaneni Sambasiva Rao ..... Plaintiff
And
Pamulapati Aruna & others.... Defendants
D3 : Pamulapati Sudheep, S/o late P. Bhavani Prasad, R/o D.No. 135-5-200, 5th Lane, Vijayapuri, JKC College Road, Guntur.

పై నెంబరు దావాలో వాది తనకు రావలసిన ప్రోనోటు బాకీని రాబట్టుకొనుటకు గాను పాములపాటి భవానీ ప్రసాద్ చనిపోగా 1 టు 3 డిఫెండెంట్స్ పైన దావా దాఖలు చేయగా సదరు దావాలోని 3వ ప్రతివాదికి ఎన్నిసార్లు దావా సమన్లు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పేపరు పబ్లికేషన్ నిమిత్తం ది. 28-8-2025కి వాయిదా అయివున్నది. కావున 3వ రెస్పాండెంట్ వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై తనకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనియెడల పరోక్షమందు తీర్మానింతురు.

ఇట్లు
బి.విజయకృష్ణ,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

NOTICE
IN THE COURT OF THE IV ADDL.JUNIOR CIVIL JUDGE: GUNTUR
E.A.No.73/2024 in E.P.No.52/2023 in O.S.No.1289/2019

Between:
V.Subba Rao (Late) Others ,Rep.by their GPA Holder Yeti Koteswara Rao ... Petitioners/DHrs
And
Cherukuri Naga Malleswara Rao ... Respondent/ JDr

To,
Cherukuri Naga Malleswara Rao,
S/o.Bollaiah,Vegalayapalem Post,
Guntur Rural Mandal, Guntur Dist.

పై నెంబరు ఇ.ఎ.లో జె.డి.ఆర్.అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.26-08-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానిం చబడును.
వాయిదా తేది:26-08-2025

ఎన్.వి. కృష్ణంరాజు
పిటీషనర్లు/డి.హెచ్.ఆర్స్ తరపు అడ్వకేట్,
గుంటూరు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) : TENALI
EP NO : 152/2022 in OS No: 5/2019

Between :
PADALA VEERA RAGHAVA REDDY -D.Hr
VS
YALAMANDAL SRINIVASA RAO Alias
YANAMANDRI SRINIVASA RAO Alias
CHINAMADRI SRINIVASA RAO .... J.Dr.

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుదని ఏమనగా పై నెంబరు ఇ.పి. బాపతు డి. హెచ్.ఆర్ బాకీ వసూలు నిమిత్తము ఈ దిగువ పేర్కొనబడిన షెడ్యూలు దాఖలా స్తిరాస్తిని ది. 01-09-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని॥ లకు పై శ్రీ కోర్టు వారి ఆవరణ నందు బహిరంగ వేలము వేయబడును. ఆసక్తి గలవారు వేలము నందు పాల్గొనవచ్చును. వేలము షరతులు, వేలము సమయము నందు తెలియపరచబడును.

వేలము చేయు ఆస్తి వివరము :
Gutur District, Tenali Sub-Distrcit, Tenali Municipal, Tenali Town, 7th ward, 5th Block, T.S.No. 186, 187 an extent of 73-1-6 Sq. yards bounded by :-
East : Yanamadri Narasimha Rao's property 42□-06.
South : Dammu Sowri's property compound wall 15-06
West : Chatti Devasu's property compound wall 42□-06
North : Municipal Bazar 15□-06
within these boundaires, an extent of 73-1-6 Sq.yards of residential site with R.C.C. Daba house etc., there in bearing Door.No. 19-9-20, with all easementary rights etc.,
D.H. Value : Rs. 8,00,000=00
Market Value : Rs. 33,65,040=00
Ameena Value : Rs. 37,00,000=00
Auction Date: 01-09-2025.
Further hearing : 08-09-2025.
Tenali
Date : 13-08-2025.

మట్లా మాణిక్యరావు
డి. హెచ్.ఆర్ తరఫున న్యాయవాది
తెనాలి, సెల్ నెం : 9490449696.

IN THE COURT OF THE VI ADDL. JUNIOR CIVIL JUDGE, GUNTUR
O.S. No. 855/2020

Between :
State Bank of India, Park Lane Branch, 5/1 Arundelpet, Guntur. Rep. by its Branch Manager ..... Plaintiff
And
Kandula Busimma & Others ... Defendants
D2 : National Bulk Handling Corporation (P) Ltd. Rep. by its Managing Director and Chief Executive Officerhaving its registered and corporate office at 7th Floor □A□ wing, Dynasty Business Park, Andheri Kurla Road, Chakala, Andheri (E), Mumbai - 400059, Rep. by its Mg. Director and Chief Executive Officer / Sri Ramesh Dorai Swamy.

పై నెంబరు దావాలో వాది బ్యాంకు తనకు రావలసిన బ్యాంక్ బాకీని రాబట్టుకొనుటకు గాను దావాను దాఖలు చేయగా సదరు దావాలోని 2వ ప్రతివాదికి ఎన్నిసార్లు దావా సమన్లు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పేపరు పబ్లికేషన్ నిమిత్తం ది. 28-8-2025కి వాయిదా అయివున్నది. కావున 2వ ప్రతివాది వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై తనకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనియెడల పరోక్షమందు తీర్మానింతురు.

ఇట్లు
ఎల్.బాలకోటేశ్వరరావు,
వాది తరపు అడ్వకేట్.

General Notice
IN THE COURT OF THE XIII ADDL.DIST.JUDGE:: NARASARAOPET
G.W.O.P.No.51/2025
(PREVIOUSLY G.W.O.P.No.975/2025 on the file of PRL.DIST.JUDGE::GUNTUR)

Between:
Velpula Punnamma, W/o.Late Dasu,
R/o.Door No.9-54, Nehru Nagar,
H/o.Purushotha Patnam, VTC:
Chilakaluripet, Palnadu Dist .... Petitioner
And
Nil ... Respondents

పై నెంబరు GWOP లోని పిటీషనరు మైనర్లు అయిన గెల్లా అభినవ్, మరియు గెల్లా చైత్ర లకు గార్డియన్ గా నియమించమని మరియు మైనర్లు యొక్క తండ్రి గారు అయిన గెల్లా సైమన్ జీవించియున్న కాలంలో APSRTC, Guntur వారి వద్ద Supervisor in Sweeping & Cleaning section లో పని చేస్తూ మరణించినందున ఆయన యొక్క డెత్ బెనిఫిట్స్ అయిన PF వగైరాలు పొందుటకు కొరకు పిటీషను దాఖలు చేయగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది.22-08-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట ఆక్షేపణలు ఉన్నవారు హాజరై వారికి గల అభ్యంతరములు తెలుపు కొనవలెను.లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:22-08-2025

యం.శేఖర్ బాబు,
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम | భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: ఋణగ్రహీత/లు: మెస్సర్స్ శంకర సాయి కాటన్ ట్రేడర్స్, డోర్ నెం. 9-71, ఎన్.హెచ్. - 5, లాల్‌పురం రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. ప్రొప్రయిటర్: శ్రీ అన్నెం రమణ రెడ్డి, తండ్రి: అన్నెం పెద్ది రెడ్డి, డోర్ నెం.19-11-06, బోయపాటివారి వీధి, సంగడిగుంట, గుంటూరు బజార్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. **హామీదారులు: 1. శ్రీ అన్నెం వెంకట నాగ శివ రెడ్డి,** తండ్రి: రమణ రెడ్డి, డోర్ నెం. 19-11-20, బోయపాటివారి వీధి, సంగడిగుంట, గుంటూరు బజార్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. **2. శ్రీమతి మాచర్ల కాశమ్మ,** భర్త: కాశయ్య, డోర్ నెం. 19-15-334, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, 10వ లైన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ శంకర సాయి కాటన్ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.24.11.2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 02.02.2023** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 24.11.2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ఎ) గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నల్లచెరువు సెంటర్ దగ్గర, రామ్ రహీమ్ కాలనీ, టి.ఎస్. నెం. 731, వార్డ్ నెం. 22, ప్రక్క డోర్ నెం. 68-34-1962లో 106.80 చ.గ.ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం శ్రీ అన్నెం రమణ రెడ్డి, తండ్రి: పెద్ది రెడ్డి, గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఇతరుల ప్లాట్ నెం. 34, **దక్షిణం:** ఇ. చిన్నమ్మ గారి ఆస్తి, **పడమర:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 15 & 16.

బి) గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, అంకిరెడ్డిపాలెం, ఆదర్శ్ నగర్, వార్డ్ నెం. 25, న్యూ డోర్ నెం. 88-7-2955, డోర్ నెం. 25-16-300 దగ్గర నల్లపాడు రోడ్డులో ఉన్న 'శివ కృష్ణ గ్రాండ్' లోని నివాస ఫ్లాట్ మొదటి అంతస్తులో గల ఫ్లాట్ నెం. 102 శ్రీ అన్నెం వెంకట నాగ శివ రెడ్డి, తండ్రి: రమణ రెడ్డి గారి పేరున కలదు. మొత్తం 370.00 చ.గ.ల స్థలంలో 37.00 చ.గ.ల అవిభాజ్య వాటా, బిల్ట్ అప్ ఏరియా: 1014 చ.అ.లకు **హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **దక్షిణం:** లిఫ్ట్, మెట్లు & కామన్ కారిడార్, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఖాళీ స్థలం.

సి) గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, నిడుముక్కల గ్రామ మరియు పంచాయతీ, ఆర్.ఎస్. నెం. 96, 98, 99/1 & 99/2 లలో ప్లాట్ నెం. 11లో ఉన్న 165.00 చ.గ.ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం శ్రీ అన్నెం వెంకట నాగ శివ రెడ్డి, తండ్రి: రమణ రెడ్డి, గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 12, **దక్షిణం:** ఇతరుల ఆస్తి, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 10.

తేది: 02.08.2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ముప్పేట చుట్టుముట్టిన నీరు



ప్రజాశక్తి-పిడుగురాళ్ల

విరామం లేని వానతో పల్నాడు జిల్లా వ్యాప్తంగా వాగులు వంకలు ఉధృతరూపాన్ని దాల్చాయి. రోడ్లు, చప్టాలపై జల ప్రవాహంతో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామంలోని నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద వాగు పొంగి జూలకల్లు-పిడుగురాళ్ల మధ్య రాకపోకలు నిలిచాయి. గుత్తికొండ గ్రామంలో ప్రధాన రహదారిపై వరద నీరు ప్రవహిస్తుడంటంతో నకరికల్లు - జూలకల్ల మధ్య వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. కోనంకి గ్రామంలోని వాగు పొంగి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై వరద నీరు రావడంతో కోనంకి, ఆయా తండాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా ప్రాంతాలను తహశీల్దార్ మధుబాబు పరిశీలించారు. దాచేపల్లి మండలం కేసానుపల్లి గ్రామంలో వాగు పొంగడంతో కారంపూడి-దాచేపల్లి రాకపోకలు నిలిచిపోయాయి. కారంపూడి నుండి పిడుగరాళ్లకు, దాచేపల్లికి వచ్చే ప్రధాన రహదారులు మునిగిపోవడంతో కారంపూడికి గురాజాల నియోజకవర్గానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. దాచేపల్లి రజక కాలనీ బొడ్రాయి సెంటర్‌తో పాటు పలు కాలనీలు వరదనీరుతో జలమయ్యాయి. మాచవరం మండలంలోని రుక్మిణిపురం గ్రామంలో పిల్లేరు వాగు పొంగిపొర్లడంతో పిలుట్ల, బెల్లంకొండ, పిడుగురాళ్ల మధ్య రాకపోకలు స్తంభించాయి. మాచవరంలోని గాంధీ నగర్ వద్ద వాగు పొంగడంతో మాచవరం - పిడుగురాళ్ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తహశీల్ధార్ కార్యాలయం వద్ద కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఇబ్బందులుంటే సంప్రదించాలని మాచవరం తహశీల్ధార్ ప్రకటించారు. మండలంలోని వేమవరం చాకిరేవు వాగు, పులి చింతల ముంపు గ్రామాలను పరిశీలించారు. నాగేశ్వరావుపురం తండా, పిలుట్ల గ్రామాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు.



ప్రజాశక్తి - అచ్చంపేట

మండల కేంద్రమైన అచ్చంపేట చుట్టూ వాగులు పొంగిపొర్లుతున్నాయి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. వాగులు పక్కనున్న పొలాలు నీట మునిగాయి. అచ్చంపేట - మాదిపాడు రోడ్డులో రహదారిపై నీరు ప్రవహించింది. అచ్చంపేటలో విద్యుత్ సబ్‌స్టేషన్ల చుట్టూ నీరు చేరింది. సత్తెనపల్లి-అచ్చపేట రహదారిని నీరు ముంచెత్తింది. చిగురుపాడు - అమరావతి దారిలో వాగులు పొంగడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. తహశీల్ధార్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

పాటిబండ్ల, ముస్సాపురం, జలాల్పురం గ్రామాల



నుంచి పెదకూరపాడు వచ్చే మార్గంలో వచ్చే కల్వర్టు పక్కన రోడ్డు కోతకు గురైంది. భారీ వర్షానికి రాకపోకలు నిలిచిపోయాయి. పెదకూరపాడు - అత్తలూరు మార్గంలో బుచ్చియ్యపాలెం వద్ద రోడ్డుకు కోత గురైంది. తాళ్లూరు - కాశిపాడు రహదారి కూడా రోడ్డు కోతకు గురి కావడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకాలేర్పడ్డాయి. మండలంలోని పలుచోట్ల రోడ్లు, డొంక రోడ్లు కోత గురయ్యాయి. ఆయా ప్రాంతాలను తహశీల్ధార్ ధనలక్ష్మి, ఎంపిడిఒ సోమయాజులు పరిశీలించారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టేదాకా ఎవరూ ప్రయాణించొద్దని కోరారు. కోతకు గురైన ప్రాంతంలో కంచె వేశారు.

చెరువులైన పొలాలు

మండలంలో ప్రధాన వాణిజ్య పంటలైన పత్తి, సోయాచిక్కుడు పొలాల్లో వర్షపు నీరు చేరి చెరువులను తలపిస్తోంది. ఈ ఏడాది తొలకరి ఆలస్యంగా మొదలైంది. చాలీచాలని పదునులో రైతులు పత్తి విత్తనాలు వేశారు. అప్పుడు మొలక సక్రమంగా రాలేదు. మరలా విత్తనాలు నాటారు. లింగంగుంట్ల, పొడపాడు, పాటిబండ్ల, జలాల్పురం, ఖమ్మంపాడు, బలుసుపాడు గ్రామాల్లో వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల పొలాల్లో అడుగు నుంచి మూడు అడుగుల ఎత్తులో నీరు ప్రవహిస్తున్నాయి. పైరు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.






ఘనంగా ఎమ్మెల్యే కన్నా పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యేకు పలువురు నాయకులు, అధికారులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత స్థానిక కాకతీయ కళ్యాణ మండపంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, కాటూరి హాస్పటల్, కోటా సైదయ్య హాస్పటల్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రాండ్ వెంకటేశ్వర వద్ద ఏర్పాటు చేసిన భారీ కేకును



నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన టిడిపి శ్రేణుల మధ్య ఎమ్మెల్యే కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి ప్రచురించిన 'కన్నా లక్ష్మీనారాయణ పుట్టినరోజు ప్రత్యేక సంచిక'ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కన్నా అభిమానులు ఉదయం నుంచి సాయంత్రం వరకు టపాసులు పేల్చి సంబరాలు చేశారు. పలు ప్రాంతాల్లో పేద మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీతోపాటు అన్నదానం చేశారు. కూరగాయల మార్కెట్ దగ్గర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి చీరలు పంపిణీ చేశారు.

ఇద్దర్ని కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి - పెదకూరపాడు



సత్తెనపల్లి మండలం నందిగం గ్రామానికి చెందిన ఎం.రాజశేఖర్, ఎం.సన్నీ అమరావతి మండలం జూపూడి గ్రామంలో క్యాటరింగ్ వెళ్లారు. పని ముగించుకొని మంగళవారం రాత్రి పెదకూరపాడు మీదగా ఇంటికి బయలుదేరారు. భారీ వర్షం కురవడంతో పెదకూరపాడు గ్రామ శివారులోని నీళ్ల కుంట వాగు పొంగి అమరావతి- పెదకూరపాడు కాలచక్ర రహదారిపై ఉధృతంగా ప్రవహించింది. అది గమనించని యువకులు రోడ్డును దాటే ప్రయత్నం చేసి వాగులో కొట్టుకుపోయారు. ఈ విషయం తెలిసిన పోలీసులు వారిని కాపాడారు.




స్వాతంత్ర్యోమంలో జైలుపాలు.. గుర్తింపే లేని యోధులు..

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు. స్వాతంత్ర్య ఉద్యమాల్లో గ్రామ స్థాయిలో ఎందరో పాల్గొని అరెస్టులు కాబడి, జైలు జీవితాలు గడిపినా ఎందరో గుర్తింపు నోచక కనుమరుగయ్యారు. అటువంటి కోవకి చెందిన స్వాతంత్ర్య సమరయోధులే మాచర్ల దేశభక్తులు.

1921లో మహాత్మా గాంధీ పిలుపు మేరకు సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా సాగుతోంది. పల్నాడులో గ్రామస్తులను అడవిలోకి అడుగుపెట్టకుండా అటవీశాఖ కఠిన నియమాలు విధించారు. గ్రామాల చెంతనున్న భూములను కూడా రిజర్వులో చేర్చి ప్రజలను హించించసాగారు. ఫారెస్టు ఉద్యోగుల దౌర్జన్యాలకు మాచర్ల, చుట్టు పక్కల గ్రామాల్లోని ప్రజలు విసిగి అటవీ శాఖ ఉద్యోగులను సాంఘిక బహిష్కరణ చేశారు. వారి బట్టలు ఉతకకుండా, క్షవరం చేయకుండా, బియ్యం అమ్మకుండా, ఆహారం, పాలు, తుదకు బావిలో మంచినీరైనా తోడుకోనియ్యకుండా చేశారు. అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ షీల్డుదొర మాచర్లలో మకాం వేసి ఆయనా బహిష్కరణకు గురయ్యాడు. ఈ ఉద్యమంలో మాచర్ల పట్టణం తూర్పుబావి జెండాజెట్టు వద్ద నివాముండే నబీ సాహెబ్, చింతపల్లి హుస్సేన్ సాహెబ్, జానహమ్మద్ చురుగ్గా పాల్గొంటూ అధికారులకు ఎటువంటి సహాయమూ అందకుండా చేశారు. 1921 జులై 21న కొందరు ఫారెస్టు గార్డులు నిబంధనలు అతిక్రమించారని అడవిలో మేస్తున్న 100 గొర్రెలు, మేకలను పట్టుకొని, 12 ఏళ్ల కాపరిని పెడరెక్కలు విరిచికట్టి, సమీపంలోనున్న మరొక బాలుడ్ని పట్టుకొని వాని దగ్గర వున్న చద్ది అన్నపు మూటను లాక్కొని, మాచర్ల సమీపంలోని కొత్తపల్లి గ్రామానికి జీవాలను తోలుకుపోయి బందెలో పెట్టారు. నబీ సాహెబ్, చింతపల్లి హుస్సేన్ సాహెబ్, జానహమ్మద్ కొత్తపల్లి గ్రామానికి వెళ్లి ఓ ఇంట్లో భోజనం చేస్తున్న ఇద్దరు ఫారెస్టు గార్డులను మెడలు పట్టుకొని లాగి బయటకు గెంటివేశారు. దాంతో వీరిపై కేసు నమోదైంది. మరుసటి రోజు జులై 22న ఉదయం 11 గంటలకు మేళతాళాలతో గుర్రాలపై ఊరేగుతూ నర్సరావుపేట కోర్టుకు హాజరవగా 8 నెలల శిక్ష పడింది. వీరితో బాటు పల్నాడులో ఉద్యమాలు నడుపుతున్న ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు, మాడభూషి నరసింహాచార్యులు కూడా జైలు శిక్ష పడింది. స్వాతంత్ర్య ఉద్యమాల్లో పాల్గొంటే కఠిన శిక్షలు తప్పవని ప్రజలను హెచ్చరించటానికి వీరందర్నీ కారంపూడిలో జరుగుతున్న తాలూకా సభల ప్రదేశం మీదుగా రాజమండ్రి సెంట్రల్ జైలు తరలించారు. ఆ సమయంలో సభా నాయకులు, ప్రజలు శిక్షకు గురైన వారిని చూసి జయజయధ్వానాలు చేశారు. జైలు జీవతం గడిపి బయటకు వచ్చిన వీరు వెనుకడుగు వేయకుండా స్వాతంత్ర్య ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అయితే వీరికి పెద్దగా గుర్తింపు లభించలేదు. స్థానికులకు సైతం వీరికి గురించి అంతగా తెలియదు. గణతంత్ర్య, స్వాతంత్ర్య దినోత్సవాలప్పుడు కూడా ప్రజా ప్రతినిధులుగాని, అధికారులు గాని వారి త్యాగాలను గుర్తుచేసుకోరు.

ఇదే కోవకు చెందిన వాడు యల్లంపల్లి శేషు. ఇతడు పుల్లరి ఉద్యమ వీరుడు కన్నెగంటి హనుమంతు అనుచరుడు. 1922 ఫిబ్రవరి 26న పోలీసులు హనుమంతుపై కాల్పులు జరిపినప్పుడు అడ్డుపడ్డాడు. బ్రిటీష్ వారి తూటాలకు హనుమంతుతో పాటు శేషు కూడా ప్రాణాలు విడిచాడు. అయినా ఈయన్ను స్మరింకునే వారే లేరు. రాష్ట్రీయ కాంగ్రెస్ కార్యనిర్వాహక సంఘ సభ్యులుగా వున్న రెంటచింతలకు చెందిన నాళం మట్టపల్లి పల్నాడు జరిగిన అనేక స్వరాజ్య ఉద్యమాల్లో పాల్గొని, నిర్వహించారు. మహాత్మాగాంధిని రెంటచింతలకు రప్పించారు. 1922లో 6 నెలలు రాజమండ్రి జైలులో శిక్షా కాలం పూర్తిచేసుకొని, తిరిగి జాతీయోద్యమంలో పాల్గొని, ఉప్పు సత్యాగ్రహం సందర్భంగా వాలంటీర్లకు భోజనం పెట్టినందుకు 1930 ఆగస్టు 14న నర్సరావుపేట డిప్యూటి కలెక్టర్ నాళం మట్టపల్లికి మూడు నెలలు జైలు శిక్ష విధించారు. రెంటచింతలకు చెందిన పెరుమాళ్ల శాయన్న శ్రేష్టి 1922లో రాజమండ్రి సెంట్రల్ జైలులో 6 నెలల శిక్ష అనుభవించారు. మాచర్లకు చెందిన గుర్రం మల్లయ్య, రంగా చెంచయ్య, సత్యనారాయణ, శేషయ్య, కర్నాటి పుల్లయ్య, ముటుకూరుకు చెందిన లింగా కోటయ్య (పల్నాటి గాంధి), గోపవరపు రామయ్య, వెల్దుర్తికి చెందిన వెండవల్లి హనుమంతరావు, దుర్గికి చెందిన కపలవాయి అప్పయ్య, కటకం పెద్దన్న, నలబోతుల నర్సయ్య, అడిగొప్పల శ్రీవైష్ణవ బ్రదర్స్, కారంపూడి రామరాజు వీరేశ్వర లింగం, దుగ్గరాజు మట్టపల్లి, సూరె శేషయ్య, రెంటచింతలకు చెందిన ఏచూరి వెంకయ్య, పేరయ్య తదితర నాయకులు స్వరాజ్య ఉద్యమాల్లో పాల్గొని ఉద్యమ జ్వాలలను రగిలించారు.



స్వాతంత్ర్యోద్యమంలో జైలుశిక్ష అనుభవించిన నబీ సాహెబ్, చింతపల్లి హుస్సేన్

స్మారకాలు ఏర్పాటు చేయాలి

నబీ సాహెబ్, చింతపల్లి హుస్సేన్ సాహెబ్, జానహమ్మద్‌లు నివాసమున్న వీధులకు వారి పేర్లు పెట్టి గౌరవించుకోవాలి. ఇతర గ్రామాల పోరాట యోధులకూ తగిన గుర్తింపు వుండేలా వారి పేర్లతో కూడిన స్మారకాలు ఏర్పాటు చేయాలి. ఈ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలి. పాఠశాలల్లో స్థానిక దేశ భక్తుల ఉద్యమ పోరాటాల్ని గూర్చి విద్యార్థులకు వివరించాలి. స్వాతంత్ర్య దినోత్సవం నాడు స్థానిక స్వాతంత్ర్య సమర యోధులను ఘనంగా స్మరించుకొనేలా చూడాలి.





కుంచనపల్లిలో అకాల భారీ వర్షాలకు నీట మునిగిన కంద పంట, తాడేపల్లి రూరల్ గ్రామాలలో నీట మునిగిన పసుపు పంట, కుంచనపల్లిలో కరివేపాకు తోటలో భారీగా నిలిచిన వర్షపు నీరు

పొంగిపొర్లిన వాగులు.. మునిగిన పంటలు

రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు పంటపొలాలు మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. తాడేపల్లి, మంగళగిరి, తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల, తుళ్లూరు తదితర ప్రాంతాల్లో పంటలన్నీ నీట మునిగాయి. మంగళగిరి పట్టణంలో టిడ్కో గృహ సముదాయంలో నీళ్లు చేరాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తెనాలి చుట్టుపక్కల ప్రాంతాల్లో వరిచేలు నీట మునిగాయి. పేరేచర్ల వైఎస్ కాలనీ పలకలూరు రోడ్డులో వర్షం తాకిడికి అన్ని బజార్లు చెరువులు తలపిస్తున్నాయి. తుళ్లూరు మండలంలో భారీ వర్షానికి వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో రాజధానికి రాకపోకలు నిలిచిపోయాయి.పంటలు నీటమునిగాయి.

ప్రజాశక్తి – తాడేపల్లి రూరల్

రెండు రోజులుగా కురుస్తున్న అకాల భారీ వర్షాలకు తాడేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ప్రధాన వాణిజ్య పంటలైన పసుపు, కంద, అరటి, ఆకుకూరల పంటలు నీటి మునిగాయి. దీంతో తాము నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో మెల్లెంపూడి, గుండి మెడ, చిర్రావూరు, కుంచనపల్లి తదితర గ్రామాలలో ప్రధానంగా పసుపు పంటలో నీరు చేరింది. ఈ వర్షపు నీరుతో పసుపు పంట ఉరకలేసి దెబ్బ తినే ప్రమాదం ఉందని పలువురు రైతులు వాపోతున్నారు. ఇప్పటికే ఎకరానికి 80 వేల నుండి లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టామని వాపోతున్నారు, కుంచనపల్లిలో సుమారు 200 నుండి 300 ఎకరాలలో ఆకుకూరలు సాగు చేస్తున్నారు. వర్షాలకు మునిగిపోవాడంతో పెట్టుబడి అయినా వస్తుందో రాదోనని కౌలు రైతులు వాపోతున్నారు.

నీటి మునిగిన టిడ్కో గృహ సముదాయం

ప్రజాశక్తి – మంగళగిరి

మంగళగిరి పట్టణంలో 20 సెంటీమీటర్ల నమోదు అయింది. దీంతో టిడ్కో గృహ సముదాయంలోకి నీళ్లు చేరాయి. మెట్లు వరకు నీళ్లు వచ్చాయి. దీంతో ఇళ్లలో నుంచి బయటకు రావడానికి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రత్నాలు చెరువులోని ఎస్టీ కాలనీలోకి పేదల ఇళ్లలోకి నీళ్లు చేరాయి. ఇందిరా నగర్ ప్రాంతంలో కొండ వాగు పొంగడంతో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. ఆటోనగర్ ప్రాంతంలో గౌతమ్ బుద్ధ రోడ్డుపై వర్షపునీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్రం అంతరాయం ఏర్పడింది.

నీటమునిగిన పైరు.. రైతు కన్నీరు

ప్రజాశక్తి–తెనాలిరూరల్

మండలంలో కురిసిన అకాల వర్షాలకు తెనాలి చుట్టుపక్కల ప్రాంతాల్లో వరిచేలు నీట మునిగాయి. నేలపాడు, తేలప్రోలు ప్రాంతాలతో పాటు తెనాలి గోలి డొంక రోడ్డులోని పంట పొలాలు పూర్తిగా ముంపునకు గురయ్యాయి. పంటపొలాలన్నీ చెరువులను తలపి స్తున్నారు. రైతు సంఘం అధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి గోలి డొంకలో నీటమునిగిన పోలాలను బుధవారం పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలు కారణంగా ఈ ఏడాది మూడు పర్యాయాలు వెదపద్ధతిలో నాట్లు వేసినా కురిసిన వర్షానికి పంట నాశనం అయ్యిందని, మరోసారి వెద పెట్టాల్సిన దుస్థితి నెలకొందని సాంబిరెడ్డి చెప్పారు. ప్రభుత్వం స్పందించి ఉచితంగా విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అప్పులు తెచ్చి మరీ విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేశామని యువరైతు సుమంత్ ఆవేదన చెందారు. ఎకరాకు 10 వేలు పెట్టుబడి పెట్టామన్నారు. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచాయని ఐతానగర్ రైతులు మేకల నాగేశ్వరరావు, ప్రసాద్ వాపోయారు. అనంతరం రైతులను తక్షణమే ఆదుకోవాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

జలదిగ్బంధంలో రోడ్లు, కాలనీలు ..

ప్రజాశక్తి – మేడికొండూరు

మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న వర్ష ప్రభావానికి పలు గ్రామాల్లోని ప్రజలు పలు రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని ప్రధానమైన రోడ్లు పేరేచర్లలోని నరసరావుపేట బైపాస్ రోడ్డు, గుంటూరు రోడ్ లోని క్వారీ కార్మికులు నివసించే 6వ మైలు కాలనీ, పలకలూరు రోడ్డు, జలదిగ్బంధనం అయ్యాయి. ఎన్నారై కళాశాలకు వెళ్లే రోడ్డులో ఉన్న వాగు ఉధృతికి కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి కారులో ఉన్న వ్యక్తులను బయటికి తీశారు. మండలంలోని కొండవీడు వాగు, బుడమేరు వాగులు పొంగి ప్రమాదకర స్థాయిలో ప్రవహించాయి. కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్ష ప్రభావం పై మండల శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి కనబరిచి ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించారు. అదేవిధంగా గ్రామాలలో సాగుతున్న వ్యవసాయ పంటలు పత్తి ,పసుపు, మిర్చి నారు, నీట మునిగిపోయాయి.

పొంగిపొర్లిన వాగులు.. నిలిచిన రాకపోకలు

ప్రజాశక్తి – తుళ్లూరు

మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలో వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో రాజధానికి రాకపోకలు నిలిచిపోయాయి. పంటలు నీటమునిగాయి. తాడికొండ మండలంలోని లాం గ్రామం వద్ద ఆర్ అండ్ బి రోడ్డుపై ఉన్నలో లెవెల్ చప్టా మీదుగా నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. పెదపరిమి వద్ద కోటేళ్ల వాగు పొంగి పొర్లుతోంది. దీంతో రాజధాని అమరావతికి రాకపోకలు నిలిచిపోయి ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాల కారణంగా కొండవీటి వాగు, కోటేళ్ల వాగు, పెదపరిమి – నెక్కల్లు వాగు పొంగి పెదపరిమి – నీరుకొండ మధ్య పంట చేలల్లోకి పెద్ద ఎత్తున నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. రాయపూడిలో పాలవాగు పొంగి నీరు రోడ్డు పైకి చేరింది.

రాజధాని నిర్మాణ పనులకు ఆటంకం..

భారీ వర్షాలు రాజధాని నిర్మాణ పనులకు ఆటంకం కలిగించాయి.రహదారులు,కొండవీటి వాగు విస్తరణ పనుల్లో భాగంగా తీసిన గుంతల్లోకి వర్షం నీరు చేరింది.నిర్మాణ ప్రదేశం బురదగా ఉండడంతో జెసిబి లతో పని నిర్వహణ కష్టంగా మారింది.

లాం వద్ద కొండవీటి వాగుపై వంతెన నిర్మించాలి

ప్రజాశక్తి – తాడికొండ

లాం గ్రామం వద్ద కొండవీటి వాగుపై నూతన వంతెనను నిర్మించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతల భాస్కరరావు కోరారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తవుతున్న నేటికీ వంతెన నిర్మాణం కార్యరూపం దాల్చలేదన్నారు. నిత్యం కురుస్తున్న వర్షాల వల్ల రైతులు, ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని వాపోయారు. అమరావతి, పొన్నెకల్లు, తాడికొండ, గుంటూరు పరిసర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇక్కట్లకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వందన నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు.

భారీ వర్షాలకు రైతన్న కుదేలు

ప్రజాశక్తి – దుగ్గిరాల

బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ ప్రభావం వలన కురిసిన అకాల వర్షాలకు అన్నదాతలు కుదేలయ్యారు. దాదాపు 20 రోజుల క్రితం కురిసిన వర్షాలకు నష్టపోయి రెండోసారి వరి విత్తనాలు చల్లిన వారికి ఈ వర్షం శాపంగా మారింది. మండలంలోని మాగాన్ని భూములు తటా కాలను తలపిస్తున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పులు వర్షం రూపంలో ఆకాశానికి చిల్లులు పడ్డాయా అన్న రీతిలో 225.8 మిల్లీమీటర్లు వర్షం కురిసినట్లు రికార్డు అయినది. ఇటీవల కాలంలో ఇంత భారీ వర్షం కురవలేదని రైతులు తెలిపారు. మాగాణి, మెట్ట పంట పొలాలను కూడా వర్షపు నీరు ముంచెత్తింది. ఎక్కువ రోజులు నీరు నిలవ ఉంటే పసుపు, చేమ దుంపలు కుళ్లిపోయే అవకాశాలు ఉన్నాయి. మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు మంగళవారం కంఠంరాజు కొండూరు ఈమని చిలువూరు గ్రామ పరిసరాలలో మునిగిన పంటచేయలను పరిశీలించారు. పంట నష్టపోయే పరిస్థితి ఏర్పడినందున ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



గోలిడొంకలో నీటమునిగిన వరి పంట



పేరేచర్ల వైయస్ కాలనీలో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు



సముద్రాన్ని తలపిస్తున్న పేరేచర్ల బైపాస్ రోడ్డు



పెదపరిమిలో పొంగిపొర్లుతున్న కోటేళ్లవాగు...



పెదపరిమి - నీరుకొండ మధ్య చెరువులను తలపిస్తున్న పంటచేలు.



దుగ్గిరాలలో నీటిలో పూర్తిగా మునిగిన వరి చేలు



దుగ్గిరాలలో మునిగిన పసుపు, తోటకూర చేలు



లాం వద్ద కొండవీటి వాగు ఉధృతిని పరిశీలిస్తున్న తహశీల్దార్, ఎంపీడీఓ

కొండవీటి వాగును పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి – తాడికొండ

కురుస్తున్న వర్షాలకు కొండవీటి వాగు పొంగి ప్రవహిస్తుండటంలో అధికారులు బుధవారం పరిశీలించారు. లాం వద్ద కొండవీటి వాగు ప్రవహించడంలో రాకపోకలు స్తంభించాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగు దాటే ప్రయత్నం చేయరాదని తెలిపారు. గరికపాడు బండారుపల్లి మధ్య ఉన్న సప్టా కూడా ఉధృతంగా ప్రవహించడంతో ఆ రెండు గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి. తాడికొండ కంతేరు రహదారిలో నీరు ప్రవహించి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వేల ఎకరాల్లో పంట నీట మునిగింది. లోతట్టు ప్రాంతాలు జలమయం ఐయ్యాయి. ప్రమాద భరితంగా వాగు ప్రవహిస్తున్న ప్రాంతాలలో పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు.




ఈదర పూర్ణచంద్‌ను సత్కరిస్తున్న వివేకా పాఠశాల యాజమాన్యం, క్లబ్ సభ్యులు

అవయవ దానంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి–తెనాలిరూరల్

అఖిలభారత శరీర అవయవ దాన దినోత్సవ సందర్భంగా స్థానిక వివేకా పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్, వివేక విద్యాసంస్థల అధినేత రావిపాటి వీరనారాయణ, అఖిలభారత శరీర అవయవ దాతల సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కల కిరణ్ బాబు, కార్యదర్శి బొగ్గుల సాంబశివారెడ్డి, రోటరీ కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ పాల్గొని అవయవదానంపై అవగాహన కల్పించారు. అవయవ దానం చేయటానికి ముందుకొచ్చిన క్లబ్ సభ్యులు ఈదర వెంకట పూర్ణ చంద్‌ను పాఠశాల యాజమాన్యం, క్లబ్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళీకృష్ణ, చేతన్ రాజ్ కొఠారి, కె.ఎల్.జగదీశ్వరాంబ, మల్లాది అర్జున్, కొల్లి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి–తెనాలిరూరల్

మంగళవారం కురిసిన భారీ వర్షం కారణంగా హాఫ్ పేట, ఖాజీ పేట, కొలకలూరు గ్రామాలలో నీటమునిగిన వరి పొలాలను గుంటూరు జిల్లా వ్యవసాయ అధికారి ఐ.నాగేశ్వరరావు బుధవారం సందర్శించారు. నీటిలో మునిగిన వరి పైరును రైతులు వ్యవసాయ అధికారికి చూపించారు. ప్రభుత్వం నుంచి ఉచితంగా విత్తనాలు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారిని కోరారు. మండల వ్యవసాయ అధికారి కె.సుధీర్ బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న రాజబోయిన మల్లేశ్వరి మధుయాదవ్

మార్కెట్‌యార్డ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రాజబోయిన మల్లేశ్వరి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్‌గా రాజబోయిన మల్లేశ్వరి మధుయాదవ్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకష్ణదేవరాయలు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ, మార్కెట్‌యార్డు అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మధుయాదవ్‌కు మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్, వైస్ చైర్మన్ ఎర్రాకుల సిద్ధమ్మ సిద్దయ్య యాదవ్, టిడిపి పట్టణ అధ్యక్షుడు కొమెరా దుర్గారావు, పార్టీ నాయకులు మద్దిగపు చిన్న వెంకట రామిరెడ్డి, గుండాల శ్రీనివాసరావు, కజం సైదయ్య, కంభం పాటి అనిల్‌కుమార్, బోయ గోపిరెడ్డి, కళ్ళం రామాంజిరెడ్డి, సంచుల నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

పంట పొలాల్లో చేరిన వర్షపు నీరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కొన్ని రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు పంట పొలాల్లో నీరు నిలిచి పంట దెబ్బతినే అవకాశం ఉందని ఏడిఏ కెవి శ్రీనివాసరావు అన్నారు. ప్రజాశక్తితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ పంట పొలాలలో వర్షపు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పత్తి పంటల్లో నిల్వ ఉన్న నీరు బయటకు పోయేలా చిన్న కాల్వలు ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలు తగ్గు ముఖం పట్టిన తరువాత చేపట్టాల్సిన యాజమాన్య చర్యలు వివరించారు. పత్తి చేలల్లో వేరు ప్రాంతంలో నల్లగా మారితే 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందును వేరు మొదల్లో పడే విధంగా పిచికారీ చేయాలన్నారు. పంటకు అధిక బలం చేకూరడానికి ఎకరాకు 25 కిలోలు యూరియా లేదా నానో యూరియా లేదా లీటర్ నీటికి 2.5మి.లీ, 15కిలోలు పోటాష్ వాడాలన్నారు. 19:19:19 ఫర్టిలైజర్ లీటర్ నీటికి 10 గ్రాములు పిచికారీ చేయాలని సూచించారు. వరి నారు మడిలో పురుగు ఉధృతి అరికట్టడానికి ఎకరా నారుమడిలో కిలో కార్బోఫురన్ గుళికలు, ఇప్పటికే నాట్లు వేసిన ప్రధాన పొలంలో అయితే ఎకరాకు 10 కిలోలు చల్లుకోవా లన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

రిటైర్డ్ ఎంఈఓ గుండెపోటుతో మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి పట్టణానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ బొడ్డు రామారావు(77) గుండెపోటుతో మంగళవారం రాత్రి మృతి చెందారు. స్థానిక రఘురాంనగర్‌లో నివాసముంటున్న రామారావు ఉపాధ్యాయునిగా కొమెరపూడి, పెసర్లంక, జంపని, చినలింగాయపాలెం, గుళ్ళపల్లి, కుంకలగుంట, వివిధ గ్రామాలలో పని చేశారు. సత్తెనపల్లి మండలంలోని నందిగామ, సత్తెనపల్లి పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో హెచ్‌ఎంగా పనిచేస్తూ ఎంఈఓగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి రిటైర్ అయ్యారు. రామారావు మాస్టర్ కు భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రామారావు మరణ వార్త తెలుసుకున్న పలువురు నివాళి అర్పించారు. నివాళులర్పించిన వారిలో లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి టౌన్ సభ్యులు బత్తుల రోశయ్య , పెద్దింటి వెంకటేశ్వర్లు, తోట చిన్నసాంబయ్య. కొండవీటి రాజు కొప్పురావూరి రాజశేఖర్, తవిటి భావనారాయణ, కంకణాల విష్ణువర్ధన్ రావు ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



వాగుల పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్



పల్నాడులో పర్యటిస్తున్న కలెక్టర్, జెసి, ఎస్‌సి, అధికారులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అరుణ్ బాబు కోరారు. మండలంలోని పరస ఖమ్మంపాడు మధ్య పొంగి ప్రవహిస్తున్న వాగును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ పెట్టాలని సూచించారు. పొంగిపొర్లే వాగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్పీ, జెసి, తహశీల్దార్ ధనలక్ష్మి, ఎండిఓ సోమయాజులు, మండల టిడిపి అధ్యక్షులు బ్రహ్మయ్య, ఇతర అధికారులు సిబ్బంది స్థానిక నాయకులు ఉన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

క్రోసూరు మండలంలో కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పి కె శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ దొడ్లేరు, ఉరీటుకూరు గ్రామాలలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. దొడ్లేరు వద్ద కల్వర్టుపై ప్రమాదకరంగా నీరు ప్రవహిస్తున్న విషయంపై ప్రజలకు సమాచారం ఇవ్వాలని ఆ మార్గంలో వెళ్లే ప్రయాణికులను దారి మళ్ళించాలని ఆర్డీఓ రమణా కాంత్ రెడ్డిని ఆదేశించారు. అనంతరం అమరావతి మండలంలో కలెక్టర్ పర్యటించారు. వరద ముప్పు ఉన్న గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, ప్రమాదకర పరిస్థితులు తలెత్తితే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్ 08647 232999 కు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది వారి సచివాలయాల పరిధిలో పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు.

స్త్రీశక్తి అమలైతే పెరగనున్న మహిళల సంఖ్య



ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్త్రీ శక్తి (ఉచిత బస్సు ప్రయాణం) పథకం అమలైతే ప్రయాణికుల్లో 70 శాతం అంటే సుమారు 30 వేల మంది మహిళలే ఉంటారని అంచనా. చిలకలూరిపేట ఆర్‌టిసి డిపోలో మొత్తం77 బస్సులు ఉండగా ఇందులో ఇంద్ర (ఎసి), నాన్‌స్టాప్ వంటి బస్సులు మినహాయించి పల్లె వెలుగులు 40 సొంత గాను, 16 అద్దె బస్సులు, మరో 16ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. ఈ బస్సుల్లో 60 గ్రామాల్లోని 40 వేల మంది ప్రయాణిస్తుండగా రోజుకు రూ.11-12 లక్షల ఆదాయం వస్తోంది. చిలకలూరిపేట నుంచి నరస రావుపేట, పెదనంది పాడు, గుంటూరుకు నడిచే బస్సుల్లో ఉదయం వేళ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో విద్యార్థుల సంఖ్య ఎక్కువ. నరసరావుపేట, పెదనందిపాడు మార్గాల్లో ఎక్కువ మంది ఆటోల్లో ప్రయాణిస్తుంటారు. ఉచితబస్సు పథకం అమలైతే ప్రయాణికులు పెరిగే అవకాశం ఉంది. ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం నాలుగు గంటల తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య ఎక్కుగా ఉంటుంది. దీనికి తగ్గట్టుగా కనీసం 13 బస్సులను పెంచి నడపాల్సి ఉంది. ఇప్పటికీ కొన్ని గ్రామాలకు బస్సు సదుపాయం లేదు. నాదెండ్ల, జంగాలపాడు, జాలాది, జగ్గాపురం, వైదన, బల్లికురవ ప్రాంతాలకు గతంలో చిలకలూరిపేట నుండి బస్సులు నడిచినా అనంతరం నిలిపేశారు. వీటినీ పునరుద్ధరిస్తేనే ఆయా ప్రాంతాల్లోని మహిళలు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

చిలకలూరిపేట ఆర్టీసీ డిపోలో మౌలిక వసతులు కరువయ్యాయి. అధిక భాగం మహిళలే ప్రయాణిస్తున్నా వారికి మరుగుదొడ్ల సదుపాయం లేదు. పురుషులు బహిరంగ మూత్ర విసర్జనను డిపో ఆవరణలోనే చేస్తుండడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. పారిశుధ్య నిర్వహణా అంతంత మాత్రమే. ఈ అంశాలన్నింటినీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని బస్సుల సంఖ్యను పెంచడంతోపాటు మహిళా ప్రయాణికులకు సదుపాయాలూ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఉచిత బస్సు పథకం వల్ల ఉపాధి కోల్పోయే ఆటోవాలాలకూ ప్రత్యామ్నాయం చూపాలనే వాదనలూ వినవస్తున్నాయి.

మత్తు రహిత సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

మత్తు రహిత సమాజ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిడుగురాళ్ళ, దాచేపల్లి సిఐలు వెంకట్రావ్, భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయా మండాల్లోలని ప్రధాన కూడళ్ళ వద్ద మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపి మోడల్ పాఠశాల విద్యార్ధులతో మత్తు రహిత భారత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గంజాయి, మత్తుపదార్ధాల వల్ల యువత పెడత్రోవ పడుతోందని అన్నారు. అనంతరం మాదకద్రవ్య రహితంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సైలు శివనాగ రాజు, పాపరావు, ట్రైనింగ్ ఎస్సై కె.పవన్‌కుమారు, ప్రధానోపాధ్యాయులు కొత్తమల్లి ఖార్జునరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బండ్లమోటు పోలీస్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు కోరారు. బొల్లాపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత జీవితాలు నాశనం చేస్తున్న డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కోరారు. డ్రగ్స్‌వాడకం వల్ల అనర్థాలు, ఆరోగ్య నష్టాలు, మానసిక దుష్ప్రభావాలు, కుటుంబం, సమాజంపై చూపే ప్రతికూల ప్రభావాలు వంటి అంశాలపై వారు విద్యార్థులకు అవగాహన కల్పించారు. చెడు స్నేహాల ప్రభావం నుండి ఎలా తప్పించుకోవాలి, సమస్యలుంటే ఎవరిని సంప్రదించాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం బొల్లా పల్లి ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్య క్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి- నరసరావుపేట

పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం నరసరావు పేట రూరల్ పీఎస్ పరిధి కేశానుపల్లి గ్రామ పరిధిలో గల ఎమ్ ఏ ఎమ్ ఫార్మసీ కాలేజీలో పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ సంతోష్ విద్యార్థులకు మాదకద్రవ్యాలు, మందు వినియోగం వలన జరిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ జె. వి .సంతోష్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి. యమ్.వెంకటరమణ, ఎస్‌బి2 సీఐ పి.శరత్‌బాబు, పల్నాడు జిల్లా ఈగల్‌సెల్ ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్, నరసరావుపేట రూరల్ ఎస్సైలు కిషోర్,ఫాతిమా ఎమ్ ఏ ఎమ్ కాలేజీ చైర్మన్ లావు రామ శేషగిరిరావు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్‌ఎస్ .రామారావు లా కాలేజీ ప్రిన్సిపల్ బ్రహ్మం చౌదరి, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక ఏపీఆర్జేసిలో "డ్రగ్స్ వద్దు బ్రో" అనే కార్యక్రమాన్ని మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ బాషా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ యువత డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని హెచ్చరించారు. యువత చెడు అలవాట్లను దూరం పెట్టి మంచి మార్గంలో నడవాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సోమలా నాయక్, అధ్యాపకులు సీహెచ్ చంద్రశేఖర్ సుబ్బారెడ్డి, పరశురాం పాల్గొన్నారు.

లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండండి

మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

భారీ వర్షాల కారణంగా ప్రజలు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపరితల ఆవర్తనము వలన పడుతున్న ఒక మాదిరి భారీస్థాయిలో వర్షాలు కారణంగా ప్రజలు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా అధికారులకు సహకరించాలన్నారు కాలువలను ఇప్పటికే శుభ్రం చేయించామని తెలిపారు. పట్టణంలో లోతట్టు ప్రాంతాలు, పట్టణ చుట్టుపక్కల ఉన్న కాలనీల ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా టోల్ ఫ్రీనం. 08647253994కు ఎప్పటికప్పుడు ఫోన్ చేయాలన్నారు.

నేడు మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎన్నిక

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎన్నిక బుధవారం జరగాల్సివుండగా కౌన్సిలర్లు ఎవరూ హాజరుకాకపోవటంతో తిరిగి గురువారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరగాల్సిన వైస్‌చైర్మన్ ఎన్నికకు 31 కౌన్సిలర్లలో ఒక్కరు కూడా హాజరు కాలేదు. దీంతో ఎన్నిక నిలిచిపోయింది. గురువారం ఉదయం 11గంటలకు జరిగే వైస్ చైర్మన్ ఎన్నిక ప్రత్యేక సమావేశానికి కౌన్సిర్లందరూ హాజరు కావాలని, అధికారులు అందుబాటులో ఉండాలని వేణుబాబు కోరారు.



శ్రీరాములుకి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయయిఅ

చెరుకూరి శ్రీరాములు వర్ధంతి సభ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మాదల గ్రామ సిపిఎం వ్యవస్థాపకులు చెరుకూరి శ్రీరాములు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ పిలుపునిచ్చారు. చెరుకూరి శ్రీరాములు 30వ వర్ధంతి సభ మాదల గ్రామంలో ఆయన స్థూపం వద్ద నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ చెరుకూరి శ్రీరాములు పేద కుటుంబంలో పుట్టినప్పటికీ నిరంతరం ప్రజా సమస్యలపై పని చేశారని అన్నారు. గ్రామ ఉపసర్పంచ్‌గా అనేక సేవలందించి ప్రజలను ప్రజల మన్ననలను పొందిన వారిలో శ్రీరాములు ఒకరన్నారు. గ్రామంలో కులమతాలు, పార్టీలకతీతంగ ఏ సమస్య వచ్చినా పరిష్కరించడంలో ముందు నిలబడేవారని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుంటుపల్లి బాలకృష్ణ, మార్పుల వెంకటరెడ్డి,కందిమళ్ళ సాంబశివరావు, గారాజాలయ్య, ఇందూరి వెంకటరెడ్డి,సత్యనారాయణ రెడ్డి, చింతపల్లి నాగమల్లేశ్వరరావు,శ్రీరాములు కుటుంబ సభ్యులు సానుభూతిపరులు గ్రామ ప్రజానీకం పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్‌కు గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - వినుకొండ

నేషనల్ లెవెల్ ఫోటోగ్రఫీ పోటీలలో గోలు మెడల్, 3వ అవార్డ్, క్యాష్ అవార్డుకు వంగపల్లి బ్రహ్మయ్య ఎంపికయ్యారు. ఈనెల 19న నిర్వహించిన 186వ వరల్డ్ ఫోటోగ్రఫీ డే కాంటెస్ట్ లో ఫోటో ట్రావెల్ విభాగంలో వంగపల్లి బ్రహ్మయ్య తీసిన ప్రకాశంజిల్లా త్రిపురాంతకం "రథోత్సవం" ఫోటో అవార్డుకి ఎంపికైనది. ఈనెల 18న విజయవాడలో బాలోత్సవభవన్‌లో ఈ అవార్డును అందుకోనున్నారు. వినుకొండ అసోసియేషన్ అధ్యక్షులు కేసనపల్లి సుబ్బారావు పలువురు ఫోటోగ్రాఫర్లు బ్రహ్మంని అభినందించారు. ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ గ్రాండ్ మాస్టర్ తమ్మా శ్రీనివాసరెడ్డికి వంగపల్లి బ్రహ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.





నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, జలమయమైన ఎన్నారై వైద్యశాలకు వెళ్లే రహదారి, ఫిరంగిపురంలో పొంగుతున్న వాగు

జలమయమైన రహదారులు



ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలంలో గ్రామాలన్నీ జలమయంగా మారిపోయాయి. మంగళవారం రాత్రంతా కురిసిన భారీ వర్షాలకు పల్లపు ప్రాంతాలతో పాటు అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. వాగులు, చానల్స్ పొంగిపొర్లుతున్నాయి. చెరువులు నిండుకున్నాయి. కాలనీలన్నీ వర్షపు నీటితో మునిగిపోయాయి. చినకాకాని వై జంక్షన్ వద్ద మోకాళ్ళ లోతు నీళ్లు నిలిచిపోయాయి. వాహన రాకపోకలకు ప్రధాన రహదారి వద్ద నీళ్లు ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్నారై ఆసుపత్రికి వెళ్లే రోడ్డు పూర్తిగా నీటితో నిండిపోవడంతో ఆసుపత్రికి వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక ఆటో వరద నీటిలో చిక్కుకుపోయింది. మంగళగిరి కొండ ప్రాంతం నుండి వర్షపు నీరు క్రిందకు వస్తూ మంగళగిరి మీదుగా చినకాకాని ఎన్నారై మీదుగా వస్తూ ఉండడంతో అక్కడ నీరు పోయే మార్గం లేక పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయింది. కాజ టోల్గేట్ వద్ద, వెంకటరెడ్డి పాలెం అండర్ పాస్ వద్ద వరదనీరు భారీగా చేరుకొని రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగింది. కాజా చెరువు నుండి వరద నీటిని పంట పొలాల వైపు గల కాలువల ద్వారా బయటికి పంపుతున్నారు. చినకాకాని దీన్ దయాల్ నగర్‌ను వరద నీరు ముంచెత్తింది. నవులూరు చెరువు భారీగా వరద నీరు తో నిండింది.

పొంగుతున్న కొండవీటి వాగు

కొండవీటి వాగు నుండి వరద ప్రవాహం తీవ్రంగా వస్తూ ఉండడంతో వాగు పొంగిపొర్లుతున్నది. నీరుకొండ బ్రిడ్జి వద్ద వరద నీరు విపరీతంగా ప్రవహిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. బుధవారం సాయంత్రానికి వరద తీవ్రత మరింత పెరిగిందని ఆ ప్రాంత ప్రజలు చెప్పారు. బుధవారం రాత్రి వర్షం పడితే ప్రమాదం మరింతగా పొంచి ఉందని తమ భయాందోళన గురవుతున్నామని.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన నేతలు, అధికారులు

మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు అధికారులు నేతలు, పలు ప్రాంతాలను పరిశీలించారు. మంగళగిరి మున్సిపల్ కమిషనర్ ఆలీం భాషా చినకాకానిలో వరద ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. వివిధ పార్టీల నేతలు నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మూడు రోజులపాటు అతి భారీ వర్షాలు పడే అవకాశాలున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్య తలెత్తితే రెవెన్యూ, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కేంద్రాలను సంప్రదించాలని కోరుతున్నారు.

పొలలను పరిశీలించిన మార్కెట్‌యార్డు ఛైర్మన్

మంగళగిరి పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో పలు పంట పొలాలు నీట మునిగిపోయాయి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పంట పొలాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, "పంటలకు కలిగిన నష్టంపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించి నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తాము" అని హామీ ఇచ్చారు. పంట పొలాలు సందర్శించిన వారిలో మండల వ్యవసాయ అధికారిని శైలజ మాదల రమేష్ బాబు, జాలాది సందీప్, నాగళ్ళ రామకృష్ణ, ప్రసాద్, కంచర్ల బుల్లబ్బాయ్, బత్రా శ్రీకాంత్, ఎల్లయ్య, ఓంకార్, దానియేలు, రత్నరాజు, తదితరులు ఉన్నారు.

ఫిరంగిపురంలో కుండపోత వర్షం

ప్రజాశక్తి - ఫిరంగిపురం : ఫిరంగిపురంలో మంగళవారం రాత్రి నుండి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షానికి గుంటూరు కర్నూలు హైవే కి ఇరువైపులా ఉన్న షాపుల్లోకి నీరు చేరడం వలన షాపు యజమానులు అనేక ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్‌కి అంతరాయం కలిగింది. మండలంలోని పలు గ్రామాలలో వాగులు పొంగి, చప్టాలు మునిగి ప్రజలు, వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. ఫిరంగిపురం - 113 తాళ్లూరు గ్రామాల మధ్య వాగు పొంగటంతో స్కూటీ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు వాగులో పడి కొట్టుకుపోవడంతో స్థానికులు గమనించి కాపాడారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇళ్ళ ముందుకు వర్షపు నీరు

ప్రజాశక్తి - తాడేపల్లి : వర్షానికి పట్టణంలోని సుందరయ్య నగర్, రామచంద్రరావు కొట్టు వెనుక ప్రాంతం మోకాలి లోతు నీరు నిలబడి తటకాలను తలపిస్తుంది. నడక దారి లేక ప్రజలు రాకపోకలు సాగించటానికి ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక సీపీఎం నాయకులు శ్రమ దానం చేసి కొంతమేర నీరు బయటకు తోడిపోశారు. అయినా నీరు పూర్తి స్థాయిలో పోకపోవడంతో రాకపోకలకు వీలులేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. శ్రమ దానంలో స్థానిక సీపీఎం కార్యదర్శి నారిన నాగేశ్వరరావు, బొబ్బిలి రామారావు, నానీ, స్థానికులు గోపి, భాషా పాల్గొన్నారు.

అంతా బురద మయం

మంగళవారంరాత్రి కురిసిన భారీ వర్షాలకు తాడేపల్లి పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో బుధవారం ఉదయాన్నే సిపిఎం బఅందం పర్యటించింది. స్థానికులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కోరారు. తాడేపల్లి పట్టణంలోని 11 వార్డులలో గల గాంధీనగరు, ఇస్లాంపేట, రామయ్య కాలనీ,డ్రైవర్ కాలనీ, అంబేద్కర్ కాలనీ ప్రాంతాల్లో పర్యటించింది ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదలున్న ఈ ప్రాంతంలో ప్రభుత్వ అధికారులు అవసరమైన వారిని గుర్తించి నిత్యావసరాలు అందజేయాలని కోరారు. సిపిఎం నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు తదితరులు పర్యటించారు. వెంటనే ఈ ప్రాంతంలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల : వర్షాలకు పంట నష్టపోయిన కౌలు రైతులకు పరిహారం ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు కోరారు. దుగ్గిరాల మండలంలో ఇప్పటికి రెండుసార్లు అకాల వర్షానికి ఏద పోయినది మళ్లీ వెదపెట్టారు. మూడవసారి అకాల వర్షానికి మొత్తం జలమయమై పోయింది. ఇప్పటికి 10000 పెట్టుబడి పెట్టి ఉన్నారు. వర్షాలతో తీవ్రంగా నష్టతోఆరని నాగమల్లేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రైతులందరికీ కౌలు కార్డులు ఇవ్వాలని కోరారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే సంతకం జీవోని సవరించి కార్డులు ఇస్తామని ఇప్పటికీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా పట్టించుకోలేదన్నారు. అలాగే మండలంలో నిమ్మ తోటలను వరద నీరు ముంచెత్తింది. నిమ్మ పూత, పిందె రాలిపోయి చెట్లు ఎర్రబారిపోతాయి. నిమ్మ రైతులకు 30 నుండి 40,000 వరకు నష్టం జరిగే ప్రమాదం ఉందని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులను ఆదుకోవాలని కోరారు.





తాడేపల్లిలో నీటి మునగిన ప్రాంతాలను పరిశీలిస్తున్న నాయకులు, దుగ్గిరాల మండలంలో నీటమునిగిన పంటచేలు

అవయవ దానంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి



సభలో పాల్గొన్న డాక్టర్ రమణ యశస్వి

పుర ప్రజలు అవయవ దానం పట్ల అవగాహన పెంచుకోవాలని పలువురు కోరారు. బుధవారం మానవతా వేదిక ఆధ్వర్యంలో సీకే జూనియర్ కళాశాల ఆడిటోరియంలో సభ నిర్వహించారు. మానవతా వేదిక కన్వీనర్ గోలి మధు సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెట్ రమణ యశస్వి మాట్లాడుతూ అవయవ దాన విశిష్టతను ప్రాధాన్యతను వివరిస్తూ ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ జిల్లా కార్యక్రమాదికారి జేవి సుధీర్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా కృషి చేస్తున్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అవయవదాన సెక్రెటరీ రేకా నర్మద, సి.కె విద్యాసంస్థల కరస్పాండెంట్, సెక్రెటరీ గంజి చిరంజీవి, మంగళగిరి బుద్ధ విహార వ్యవస్థాపకులు రేఖా కృష్ణార్జున రావు, విశ్వశాంతి కళాపరిషత్ అధ్యక్షులు పొట్లాబత్తుని లక్ష్మణరావు, ప్రజా గాయకులు కంచర్ల కాశయ్య, ప్రముఖ సాహితీ విమర్శకులు అబ్దుల్ రజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కొల్లిపర



లంక గ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న తహశీల్దార్ జి.సిద్ధార్థ

ఎగువన కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రకాశం బ్యారేజ్ నుంచి దిగువకు బుధవారం సుమారు 3.32 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు కొల్లిపర మండలంలోని వరద ముంపు గ్రామాలైన బొమ్మువానిపాలెం, అన్నవరపులంక కొత్తూరు లంక గ్రామాల్లో తహశీల్దార్ జి.సిద్ధార్థ, ఎస్ఐ కోటేశ్వరరావు పర్యటించి ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. భారీ వరద వచ్చే ప్రమాదం ఉంది కావున ప్రజలు తమకు అవసరమైన నిత్యావసర వస్తువులు మందులు పశువుల దాన వెంటనే సమకూర్చుకోవాలని తెలిపారు. నదిలో ప్రయాణించడం, చేపల వేటకు వెళ్లడం చేయవద్దని తాసిల్దారు తెలిపారు. పునరావాస కేంద్రం అవసరమైతే వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు అనుకోని సంఘటనలు ఏమైనా జరిగినచో వెంటనే కొల్లిపర తహసిల్దార్ కార్యాలయంలో తెలపాలని తెలిపారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

253వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు న్యాయ ప్రకారం రావలసిన బకాయల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 253 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, దామవరపు నాగేశ్వరరావు, నరసింహారావు ప్రారంభించారు. దీక్షలో వై.రమాదేవి, డి.రమణ, ఎం.శారద, కె.ఏడుకొండలు కూర్చున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి.నాగేశ్వరరావు, యెహెూషువ, దానయ్య, సారమ్మ, గురవయ్య, ఇస్మాయిల్, నాగేశ్వరరావు, దుర్గ భవాని, బాషా, నరసింహారావు, బి.అంకయ్య తదితరులు పాల్గొన్నారు.



కూలిపోయిన సెంట్రింగ్

కూలిన సెంట్రింగ్- తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని బైపాస్ రోడ్ సమీపంలో పవర్ ప్లేస్‌కి వెళ్లే దారిలో నిర్మాణంలో ఉన్న ఓ భవనానికి సంబంధించి సెంట్రింగ్ మంగళవారం అర్ధరాత్రి కుప్పకూలిపోయింది. కూలిన సెంట్రింగ్ అటుగా వెళుతున్న హై టెన్షన్ విద్యుత్ లైన్ మీద పడింది. ఆ సమయంలో ప్రజలు ఎవరూ రాకపోకలు సాగించకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - మంగళగిరి



మాట్లాడుతున్న కమిషనర్

భారీ వర్షాల కారణంగా నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగర పాలక సంస్థ కమిషనర్ అలీం బాషా తెలిపారు. భారీ వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనాలు కూలిపోయే ప్రమాదం ఉందని, అదేవిధంగా కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదకరమైన భవనాలు, గోడలు, స్తంభాలు గుర్తించిన ఎడల సమీపంలోని సచివాలయంలో కానీ, మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నెంబర్లు 70939 12653, 08645-295193 కు ఫోన్ చేసి ముందస్తు సమాచారం తెలిపిన యెడల తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని కమిషనర్ అలీం బాషా తెలిపారు.

భారీ వర్షాలు పడతాయి : తహశల్దార్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాతావరణ శాఖ సూచనల మేరకు బుధవారం నుండి శనివారం వరకు మంగళగిరి మండలంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మంగళగిరి తహశీల్దార్ దినేష్ రాఘవేంద్రరావు తెలిపారు. ఈ నేపథ్యంలో మండలంలోని దిగువ ప్రాంతాలు, మంగళగిరి కొండ క్రింది ప్రాంతాలు, గుంటూరు చానల్ పరిసర గ్రామాలు, అలాగే కొండ వీటి వాగు ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లరాదని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా, రామచంద్రాపురం లంకలో రైతులు, పశువుల కాపరులు వరదనీరు తగ్గే వరకు



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

అవయవదానంపై కిమ్స్ శిఖరలో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో అవయవదానంపై అవగా హన సదస్సు నిర్వహించారు. 'ఆన్సరింగ్ ది కాల్' అనే థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హాస్పిటల్ వైద్య బందం అవయవ దానం యొక్క ప్రాముఖ్యత, సమాజంపై దాని ప్రభావం గురించి వివరించారు. అవయవ దానం ప్రాణ దానంతో సమానమని, దీని ద్వారా మరణించినా వేరొకరి రూపంలో జీవించవచ్చున్నారు. ఒక వ్యక్తి అవయవ దానం వల్ల సుమారు ఎనిమిది మంది ప్రాణాలను కాపాడవచ్చని చెప్పారు. అవయవాలను కేవలం దానం ద్వారా మాత్రమే సమకూర్చుకోగలమని, ఎన్ని కోట్లు ఖర్చు చేసినా అవయవాలను సష్టించ లేమని అన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి 90 ఎళ్ళ వయస్సు వారు కూడా అవయవ దానం చేయవచ్చని, కావున సమాజంలో అవయవ దానం పై ఉన్న అపోహలను విడనాడాలని కోరారు. కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని, అవయవదానం చేయదలచిన వారు జీవన్ ధాన్ పోర్టల్‌లో తమ పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. గ్రహీతలు, దాతలు ఇద్దరూ పోర్టల్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.కార్యక్రమంలో డాక్టర్ సూర ప్రదీప్ కుమార్‌రెడ్డి, డాక్టర్ చిట్టెం లక్మణరావు, డాక్టర్ విష్ణుప్రసాద్, డాక్టర్ ప్రతాప్‌మౌళి, డాక్టర్ శరత్‌చంద్ర పాల్గొన్నారు..



ర్యాలీలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

ఆర్‌విఆర్ జెసిలో హర్‌ఘర్ తిరంగ ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతి పౌరుడు తమ ఇంటిపై సగర్వంగా జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర బందం పాల్గొని జాతీయ జెండాలను చేతబట్టి దేశభక్తి నినాదాలు చేస్తూ తిరంగా ర్యాలీని నిర్వహించారు. కళాశాల ఆవరణం నుండి పరిసర ప్రాంతాల మీదుగా సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి. శ్రీనివాస రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రిసోర్స్‌పర్సన్లు

సిపిఆర్ చికిత్సపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు: విద్యార్థిదశలో గుండెపోటు, శ్వాస తీసుకోవడంలో కలిగే ఇబ్బందులపై అవగాహన కలిగి ఉండటం ద్వారా చాలామందికి ప్రాణదానం చేయవచ్చని మెడ్ ఇంపాక్ట్ గ్లోబల్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ రజిని మద్ది పేర్కొన్నారు స్థానిక రైలుపేట కన్నా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థులకు 'ఎంపవరింగ్ ది యూత్ టు సేవ్ లైవ్స్' అనే అంశంలో భాగంగా కార్డియో పల్మనరీ రెసిసిటేషన్ (సిపిఆర్)పై అవగాహనతో పాటు రబ్బరు బొమ్మల ద్వారా శిక్షణ పొందిన బేసిక్ కార్డియాక్ లైఫ్ సపోర్టర్స్ మణిదీప్ మువ్వల, ధ్రువన్ రెడ్డిల ద్వారా ప్రాక్టికల్స్ చేయించారు.ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ కార్డియాక్ అరెస్టు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడే వారికి తక్షణం గుండెపై రెండు అంగుళాల మేర ఒక నిమిషంలో 100 నుండి 120 సార్లు బలంగా ఒత్తిడి ఇవ్వడంతోపాటు నోటితో బలంగా శ్వాసను ఇవ్వటం ద్వారా గుండెకు రక్త ప్రసరణ మొదలై మరల కొట్టుకునేలా చేయవచ్చునని వివరించారు.కన్నా విద్యాసంస్థల డైరెక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ నాలుగున్నర దశాబ్దాలకుపైగా తమ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు వారి భవిష్యత్తు జీవితాలకు కావలసిన అన్ని అంశాలపై సామాజిక స్పహ అందించే కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు



జర్నలిస్టు కాలనీలో ఇళ్ల మధ్యలో భారీగా చేరిన నీరు



ఆర్టీఓ ఆఫీసు రోడ్డుపై వర్షపు నీరు

గుంటూరులో కుండపోత

లోతట్టు ప్రాంతాలు జలమయం - ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. రాత్రి 9 గంటల తర్వాత ప్రారంభమైన వాన తెల్లవారు జాము వరకూ ఎడతెరిపి లేకుండా కురుసింది. దీంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. గుంటూరు తూర్పు మండలంలో ఆగస్టులో సాధారణ వర్షపాతం 15.3 సెంటీమీటర్లు కాగా, మంగళవారం ఒక్కరోజే 14 సెంటీమీటర్లు కురవటంతో ఈనెలలో ఇప్పటి వరకూ 18.6 సెంటీమీటర్లు వర్షపాతం నమోదు అయ్యింది. గుంటూరు పశ్చిమ మండలంలోనూ ఆగస్టులో సాధారణ వర్షపాతం 15.3 సెంటీమీటర్లు కాగా, మంగళవారం 13.2 సెంటీమీటర్లు కురవటంతో 17.4 సెంటీమీటర్లు నమోదు అయ్యింది. భారీ వర్షం కారణంగా రోడ్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న అనేక కాలనీలు, ఇళ్లలోకి వర్షపునీరు చేరింది. దీంతో ప్రజలు నిద్రలు మానుకొని రాత్రి నుండి వర్షపు నీటిని బక్కెట్లతో తోడి బయట పోసుకున్నారు. ఖాళీ స్థలాల్లో మోకాలు లోతు నీరుచేరి, చెరువుల్ని తలపిస్తున్నాయి. రోజుల తరబడి ముసురు కొనసాగుతుండటంతో ఒకేచోట వర్షపునీరు నిలబడి దోమలు పెరుగుతూ రోగాలకు కారణం అవుతున్నాయి. ముఖ్యంగా శివారు కాలనీలు, మురికి వాడల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉంది. మూడువంతెనలు, కంకరగుంట ఆండర్‌బ్రిడ్జిలోకి భారీగా నీరు చేరి, రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. అలాగే వర్షం కారణంగా అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫారకు అంతరాయం ఏర్పడింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతోపాటు, మంగళవారం నాటి భారీ వర్షంతో పట్టాభిపురం, బృందావన్‌గార్డెన్స్, తదితర ప్రధాన రహదారులు దెబ్బతిని, గోతులు ఏర్పడి, వాహనదారులకు తీవ్ర అసౌకర్యంగా మారాయి.



పివికెనాయుడు మార్కెట్‌లోకి వచ్చిన నీరు



సుందరయ్య నగర్‌లో ఇళ్లలోకి వచ్చినీటిని తోడిపోసుకుంటున్న ప్రజలు

వర్షాలకు సమస్యలు రాకుండా అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

వర్షాలకు ప్రజలకు ఏవిధమైన సమస్యలు రాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కషిచేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. బుధవారం నగరపాలకసంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర కమిషనర్ పులిశ్రీనివాసులుతో కలిసి వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, జిఎంసి విభాగాధిపతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో నీరు అధికంగా నిలిచే ప్రాంతాల్లో నీటిని తొలగించడంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం శంకర్‌విలాస్ వంతెనపై రాకపోకలు నిలిచినందున కంకరగుట ఆర్‌యుబి వద్ద దగ్గర నీరు నిలవకుండా అదనపు మోటార్లను, సిబ్బందిని కేటాయించాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ వాతవరణ శాఖ సూచనల మేరకు మరో రెండ్రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు కార్పొరేటర్ల సహకారంతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, ఆహారం అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే 24 గంటలు పని చేసేలా జిఎంసి కాల్ సెంటర్ (08632345103)ని సిద్ధం చేశామని, ప్రజలు తమకు వర్షాల వలన ఎదురయ్యే సమస్యలపై కాల్ చేయవచ్చున్నారు. తాగునీటి సరఫరా, నీరు నిలిచే ప్రాంతాలో బెయిల్ అవుట్ చేయడానికి, రోడ్ల మీద విరిగిన చెట్లను తొలగించడానికి ఇంజినీరింగ్ అధికారులు, పాత భవనాల్లో ఉండేవారిని సురక్షిత ప్రాంతాలకు పంపడం, ప్రమాదకరంగా ఉన్న హెూర్డింగ్స్‌ని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. కల్వర్ట్‌ల దగ్గర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ వర్షంనీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్

రోడ్ల విస్తరణ పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో శంకర్ విలాస్ బ్రిడ్జి పనుల వలన ట్రాఫిక్ సమస్య రాకుండా చేపట్టిన ప్రత్యామ్నాయ రోడ్ల విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం విస్తరణ పనులు జరుగుతున్న బ్రాడిపేట 1/18, బందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్, పట్టాభిపురం రోడ్లలో పర్యటించారు. రోడ్డు విస్తరణ పనులు వేగంగా చేపట్టడంతోపాటు, వెంటనే రోడ్డు నిర్మాణ పనులు కూడా చేపట్టేలా పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. బ్రాడిపేట 1/18వ లైన్ రోడ్ విస్తరణ పూర్తి కావస్తున్నందున రోడ్, కల్వర్ట్ నిర్మాణంకు చర్యలు తీసుకోవాలని డిఈఈని ఆదేశించారు. నగరంలో ప్రధాన రోడ్ల వెంబడి ఆక్రమణలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. అనంతరం వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, డిఈఈ వెంకట రమణ, ఇంచార్జి ఎంహెచ్ఓ రామారావు, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పొగాకు కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెదనందిపాడు



మాట్లాడుతున్న పాశం రామారావు

పెదనందిపాడులో నల బెర్లీ పొగాకు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును కొనుగోలు చేయాలని, లేనిచో ఆందోళ నలు ఉధృతం చేస్తామని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు తెలిపారు. బుధవారం పెదనందిపాడు తేళ్లనారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నాయకులు జంపని రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతు పొగాకు పంట చేతికి వచ్చి నాలుగు నెలలైనా 50శాతం కూడా కొనుగోలు చేయలేదని, వ్యవసాయ సీజన్ ప్రారంభమై మరల పెట్టుబడుల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని, ఈ పరిస్థితుల్లో పొగాకు కొనుగోలు కేంద్రం పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కాడా కొంటామని, గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తామని చెప్పి కేవలం క్వింటా రూ.6వేలకే కొనుగోలు చేస్తున్నారన్నారు. పొగాకు నాణ్యత లేదని వెనక్కు పంపుతున్నారని, ఫలితంగా రైతులు ప్రైవేటు వ్యాపారులకు అతి తక్కువకు అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును కొనుగోలు చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, పంట రుణాలు మంజూరు చేయాలని, యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈనెల 18న మండల ,గ్రామ సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు ,నల్లమోతు రాజేంద్ర ,మర్రి లక్ష్మి ,ఆన్నలదాసు ఆశీర్వాదం ,పఠాన్ సలీం, కాపు వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకల్లో సెయింట్ థామస్ విద్యార్థులు

ప్రజాశక్తి - పొన్నూరు

విజయవాడలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్‌లో సెయింట్ థామస్ స్కూల్ నలుగురు విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తారని సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రకటించింది. మహిదర్ (స్కౌట్), యశ్వంత్ (స్కౌట్), దీపికా సింగ్(గైడ్), యోగేశ్వరి (గైడ్) పాల్గొననున్నారని తెలిపింది. ప్రతిష్టాత్మక పరేడ్ కోసం నిపుణుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు విజయవాడలో సిద్ధమవుతున్నారు. డైరెక్టర్ పిడి థామస్, ప్రిన్సిపాల్ రోజ్‌థామస్, స్కౌట్ మాస్టర్ రుద్రపతిఅర్జునరావు, గైడ్ కెప్టెన్ షేక్ నౌషాద్ జట్టును అభినందించారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డు లోని శ్రీ సుబ్బరాయ, నారాయణ కళాశాలకు చెందిన ముగ్గురు ఎన్‌సిసి విద్యార్థులు విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగనున్న స్వాతంత్ర దినోత్సవం వేడుకలకు తిరుమలశెట్టి రాహుల్, పోలేబోయిన సంజయ్, మెట్టెల లహరి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్. సుధీర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

యువకునికి గాయాలు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని వాసవీనగర్‌కు చెందిన రావూరి రత్నరాజు ప్రమాదంలో గాయపడ్డాడు. బుధవారం తన స్నేహితులతో మంగళ దాస్ నగర్ నుంచి మద్యం సేవించి తిరిగి ఇంటికి వెళుతుండగా దారిలో ఎదురుగా వచ్చిన స్కూటీని ఢీకొని కింద పడ్డాడు. స్థానికులు చూసి 108కు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని ఏఎంటి కిరణ్ ఫస్ట్ ఎయిడ్ చేసి హాస్పటల్‌కు తరలించారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు వైసీపీ ఇంచార్జి అంబటి మురళీకృష్ణ ధూళిపాళ్ళ నరేంద్రపై చేసిన వ్యాఖ్యలు నన్ను బాధించాయని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన పోల్‌రాజు పేర్కొన్నారు. నా కుటుంబ గొడవలకు స్థానిక ఎమ్మెల్యేకు ముడిపెట్టటం నాకు బాధ కలిగించి చనిపోదాం అనుకున్నానని చెప్పారు. పొన్నూరు మండలం ఆలూరు గ్రామానికి చెందిన పోల్‌రాజు బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో కుటుంబసభ్యులు గమనించి వెంటనే పొన్నూరులోని ఆసుపత్రికి తరలించారు. బాధితుని కథనం మేరకు తనకు, భార్య వెంకటేశ్వరమ్మకు మధ్య చిన్న గొడవ జరిగి తన పుట్టింటికి వెళ్లిందన్నారు. నా భార్య తల్లికి తెలిసిన ధనుంజయరెడ్డి, శ్రీనివాసరెడ్డి సలహా మేరకు నాపై ఎస్పీ ఫిర్యాదు చేయించారని తెలిపారు. దీన్ని ఆదునుగా తీసుకున్న పొన్నూరు వైసీపీ ఇంచార్జ్ అంబటి మురళీకృష్ణ తన రాజకీయ లబ్ధికోసం వాడుకొని భార్యా భర్తల మధ్య గొడవను ధూళిపాళ్ళ నరేంద్రకు ఆపాదించటం సరికాదన్నారు. నా కుటుంబ గొడవని సోషల్ మీడియాలో అంబటి కృష్ణ అనే వ్యక్తి పలు గ్రూపులలో పోస్టులు పెట్టటం నన్ను మానసికంగా కుంగిపోయేలా చేసిందన్నారు. మా గొడవకు ధూళిపాళ్ళ నరేంద్ర ఎటువంటి సంబంధం లేదనీ, నాకు ఏదైనా జరిగితే పొన్నూరు నియోజకవర్గ ఇంచార్జి అంబటి మురళీకృష్ణ, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన అంబటి కృష్ణ, ధనుంజయరెడ్డి, శ్రీనివాస రెడ్డి, మా అత్తదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు.

పునరావాస కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో కురిసిన భారీ వర్షాలు కారణంగా నిరాశ్రయులైన వారికి ఆశ్రమం కల్పించేందుకు రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు రత్నాల చెరువులోని హైస్కూల్లో పునరావాస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇళ్లల్లోకి నీరు చేరిన వారంతా పునరావాసంలో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఎన్. తులసీరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయ రంగం అభివద్ధి చెందుతుందని, సంపద సృష్టి జరుగుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు, ఎపి కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎన్. తులసీ రెడ్డి అన్నారు. బుధవారం గుంటూరులో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో వ్యవసాయం పండగా? దండగా? అనే అంశంపై జరిగిన చర్చాగోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. తులసీరెడ్డి మాట్లాడుతూ ప్రసంగిస్తూ ప్రతి మండలానికి ఒక కోల్డ్ స్టోరేజీ, ఆహార ధాన్యాలను నిల్వ చేసుకునే గోడౌన్లను ఏర్పాటు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులను వినియోగానికి తోడ్పడే విధంగా మార్చడానికి ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లను ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని కోరారు. అభివద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారతదేశంలో వ్యవసాయ రంగంలో ఉత్పాదకత చాలా తక్కువగా ఉందని, నీటి పారుదల సౌకర్యాలతో పాటు మంచి ఎరువులు, క్రిమి సంహారక మందులు, మేలు రకమైన వంగడాలను పెంపొందిస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ సత్వరం పూర్తిచేస్తే 90 శాతం భూమికి నీరు అందించగలమన్నారు. ఎమ్.ఎస్. స్వామినాథన్ సిఫార్సులు ప్రకారం గిట్టుబాటు ధరల చట్టం చేయాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 80శాతం మంది కౌలురైతులు వ్యవసాయం చేస్తూ అతివృష్టి, అనావృష్టి, ఎదుర్కొంటున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో అత్యధికలు కౌలు రైతులే ఉన్నారని వారిని ఆదుకోవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలపై ఉందన్నారు. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ దేశంలో 46 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, జాతీయ ఆదాయంలో వారు కేవలం 17 శాతం వాటా మాత్రమే పొందుతున్నారని అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు మాట్లాడుతూ . వ్యవసాయ రంగంలో అనుపస్తిత భూస్వాములు పెరుగుతున్నారని, కౌలు రైతుల సమస్యలు తీవ్రమౌతున్నాయని అన్నారు. భారీ ప్రాజెక్టులకు బదులు చిన్న తరహా ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్‌లు, చెరువులను అభివద్ధి చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చర్చా గోష్టిలో రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి, కౌలు రైతుల సంఘం అధ్యక్షులు బి. శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఈమని అప్పారావు, బీసీ మహా జనసభ అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, విసికె పార్టీ నేత కైలా జయసుధ తదితరులు ప్రసంగించారు.

ఉపాధి లేక.. కౌలు రాక బతుకెలా?

ప్రజాశక్తి -తుళ్లూరు

ఉపాధి లేక, కౌలు రాక ఎలా బతకాలని రాజధాని ప్రాంత అసైన్డ్ రైతులు వాపోయారు. తక్షణమే కౌలు చెల్లించాలని కోరుతూ రాజధాని ప్రాంత అసైన్డ్ రైతులు బుధవారం రాయపూడిలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వంలోనూ అసైన్డ్ రైతులైన దళితులు, ఇతర పేదలకు వార్షిక కౌలు పెండింగ్ లో ఉండడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కౌలు చెల్లించకుండా సాకులు చెబుతున్నారనీ, గత్యంతరం లేక ఆందోళనకు సిద్ధమవుతున్నామని చెప్పారు. మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణని కలిసి కౌలు విషయంపై మాట్లాడతామనీ, అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబును కూడా కలిసి విన్నవిస్తామని అమరావతి దళిత బహుజన జెఎసి కన్వీనర్ చిలకా బసవయ్య చెప్పారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన అసైన్డ్ రైతులు 3,139 మంది ఉండగా సాంకేతిక కారణాలను సాకుగా చూపి కౌలు చెల్లించక పోవడం సరైంది కాదని బసవయ్య మండిపడ్డారు. అసైన్డ్ కేటగిరి 2, 4లోని ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం, సిఆర్‌డిఎ అధికారులు కౌలు చెల్లింపునకు తక్షణమే చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు.

అవయవ దానంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకొని, నిర్మల ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్, ఫార్మకాలజీ, ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం, అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం సహకారంతో అవయవ దాన ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అఖిల భారత శరీర,అవయవ దాతల సంఘాన్ని డాక్టర్ గూడూరు సీతా మహాలక్ష్మి స్థాపించారు. ఆమె ప్రేరణతో మంగళగిరిలో రెండేళ్ళుగా అనేక అవయవ దాన అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు డాక్టర్ రేఖా నరేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తెలిపారు. మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి నుండి మిద్దె సెంటర్ మార్గం గుండా సి.కె. జూనియర్ కాలేజ్ వరకు ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో వి.జె. డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, నిర్మల హై స్కూల్ సీబీఎస్సీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్‌డీమ్డ్ యూనివర్శిటీలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ స్థాయి కార్యశాల బుధవారంతో ముగిసింది. వివిధ దేశాల లోని ఆయా యూనివర్శిటీలకు చెందిన పలువురు ప్రొఫెసర్లు, దేశంలోని పలు యూనివర్శిటీల శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు పదుల సంఖ్యలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యశాలకు పుదుచ్చేరికి చెందిన జిప్ మెర్ నుంచి డాక్టర్ జయంతి మథయ్యన్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. మంగళగిరి ఎన్నారై ఆసుపత్రి నుండి డాక్టర్ జి. శ్రీనివాస్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. కెఎల్ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎస్.జగన్నాథరావు, ఆర్ అండ్ డి, లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బుచ్చి నల్లూరి, కెఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. చక్రవర్తి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ జయంతి మథయ్యన్ మాట్లాడుతూ డ్రగ్ డిస్కవరీ రంగాలలో ప్రస్తుత దోరణులు, భవిష్యత్తు అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇతర ప్రముఖ వక్తలు పుదుచ్చేరికి చెందిన జిప్ మెర్ డాక్టర్ ఉప్పుగుండూరి ఎస్ చక్రధరరావు, ఊటీకి చెందిన జెఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డాక్టర్ కె.పి. అరుణ్, మణిపాల్ యూనివర్శిటీ నుండి హాజరయిన డాక్టర్ మహాదేవ్ రావు, విజయవాడకు చెందిన రవిస్ అమెరికన్ క్యాన్సర్ సెంటర్ నుంచి హాజరయిన డాక్టర్ రవికిరణ్ బొబ్బా, డాక్టర్ నదిపల్లి శ్రావణి, యుఎస్ఎ టెక్సాస్ నుండి డాక్టర్ రవి రామలింగం, సిజెచ్ రిపబ్లిక్ పాలక్కీ యూనివర్శిటీ నుండి హాజరయిన డాక్టర్ అల్లాడి చరణ్‌రాజ్ గౌడ్ పాల్గొని నిర్దిష్ట వ్యాధులకు జన్యు పరీక్ష ప్రాముఖ్యతను, వ్యక్తికి జన్యుశ్రేణి అవసరాన్ని, డాక్టర్ రవి కుమార్ చిలుకోటి, ఎంజిఐ టెక్ సింగపూర్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రెసిషన్ మెడిసిన్, పిజిఎక్స్‌లో ఎన్జిఎస్ ఆధారిత టార్గెటెడ్ ఎన్‌రిచ్‌మెంట్ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమానికి డాక్టర్ చక్రవర్తి అధ్యక్షత వహించగా, డాక్టర్ పి.రణకిషోర్, డాక్టర్ బి.జీవన్‌కుమార్ కన్వీనర్లుగా వ్యవహరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.శ్రావణి, వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 50 మంది పిహెచ్‌డి స్కాలర్లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు, వర్శిటీ ప్రోవైస్‌చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కెఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిహెచ్‌సిలో సంక్లిష్టమైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గుంటూరు జీజీహెచ్‌లో చేసే శస్త్ర చికిత్స ప్రత్తిపాడు వైద్యులు ప్రత్తిపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ వైద్యులు చేశారు. ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం నైక్రోటైజింగ్ ఫసియాటిస్ అనే వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి హాస్పటల్‌కి రావడంతో ముందుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి అనంతరం ఇది ఒక తీవ్రమైన వేగంగా వ్యాప్తి చెందే కణజాల సక్రమక వ్యాధిగా గుర్తించారు. ఇది సాధారణంగా చర్మం కింద ఉండే ఫ్యాసియా అనే కణజాలాన్ని ప్రభావితం చేస్తుంది. బాక్టీరియా వల్ల కలిగే ఈ వ్యాధి తక్కువ సమయంలో మాంస కణజాలాన్ని నాశనం చేస్తుంది. ఈ కణజాలాన్ని తొలగించకపోతే చాలా వేగంగా ప్రాణాపాయం కలిగించే స్థాయికి వెళ్తుందని తెలిపారు ఈ సర్జరీ లో పాల్గొన్న డాక్టర్లు పావని సి. ఏ.ఎస్.జి.ఎస్,వర్ష శ్రీ సిఏఎన్. ఏ.ఎన్.రాణి ఎస్.ఎన్,నాగమల్లేశ్వరరావు, ఎన్‌హెచ్ ఏం సునీత ఎన్ హెచ్‌ఎం పాల్గొన్నారు.



ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

ట్రాక్టర్లతో కూటమి నాయకులు ర్యాలీ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాలో డబ్బులు జమ అయిన సందర్భంగా బుధవారం ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుండి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతాంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ రైతాంగ చిరకాల కోరిక గుంటూరు ఛానల్ ఆధునీకరణ, పొడిగింపు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరలో శంకుస్థాపన చేసా రన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న నారాబ్రహ్మిణి

మంగళగిరిలో నారా బ్రహ్మణి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రహ్మణి బుధవారం మంగళగిరి మండలంలో పర్యటించారు. నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. కాజ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్, ఈడబ్ల్యూఎస్ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని బ్రహ్మణి సందర్శించారు. అనంతరం కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో నారా బ్రాహ్మణి సమావేశమయ్యారు. శిక్షణ అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మిషన్‌పై వారు కుట్టిన వస్త్రాలను పరిశీలించి మెచ్చుకున్నారు. మన మంగళగిరి-మన లోకేష్, జై స్త్రీశక్తి అంటూ మహిళలు నినదించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలరించిన యక్షగాన నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



మాట్లాడుతున్న పాఠశాల డైరెక్టర్ ఇంద్రాణి

సొసైటీ ఫర్ ద ప్రమోషన్ ఆఫ్ ఇండియన్ కల్చర్ అండ్ ఆర్ట్స్ యమాంగస్ట్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఎంటి ఎంసి పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్లో యక్షగాన సాంప్రదాయ నృత్య ప్రదర్శన చూపర్లను అలరించింది. పాఠశాల డైరెక్టర్ బి ఇంద్రాణి, కోఆర్డినేటర్ పద్మ జ్యోతి ప్రజ్వలనతో ఈ నృత్య ప్రదర్శన ప్రారంభమైంది. అరవింద పాఠశాల డైరెక్టర్ ఇంద్రాణి మాట్లాడుతూ యక్షగానం 500 సంవత్సరాల చరిత్ర ఉన్న ప్రాచీన కళ అన్నారు. కేరిమేని శివానంద్ హెగ్డే మాట్లాడుతూ దేశ విదేశాలలో వందల ప్రదర్శనలు ఇచ్చామన్నారు. సంగీత నాటక అకాడమీ అవార్డు, కర్ణాటక స్టేట్ అవార్డులు వంటి ఎన్నో పొందిన తను విద్యాసంస్థలలో నృత్య ప్రదర్శన ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం కళాకారులను అరవింద పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు జ్ఞాపికను ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.